జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :241 పేజీలు 8 వెల : 5 ఆదివారం 18 మే 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి
పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## పంద్రాగస్ట్ నుంచి మహిళలకు
# ఉచిత బస్సులు

పచ్చదనం, పరిశుభ్రత మన బాధ్యత కావాలి
175 నియోజకవర్గాల్లో రైతుబజార్ల ఏర్పాటు
సేంద్రియ కూరగాయల అమ్మకం కోసం యత్నం
కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియ
కర్నూలులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు



కర్నూలు: ఉచిత బస్సుప్రయాణంపై సిఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలులో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. పరిశుభ్రత మన జీవితంలో భాగస్వామ్యం కావాలన్నరు. ఇంటితో పాటు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే నీటిని సంరక్షించే కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రైతుబజార్లను 1999లో తానే ఏర్పాటు చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి.. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశామని అన్నారు. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు, వినియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. మరిన్ని రైతు బజార్లను ఏర్పాటుచేస్తామని అన్నారు. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా సి క్యాంప్ రైతుబజార్‌లో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియను పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండించిన కూరగాయలు వచ్చేలా చూస్తామని చెప్పారు. ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా డేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం అని బాబు అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రక్షణకు ఇదొక్కటే మార్గమని అన్నారు. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలని అన్నారు. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించానని అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు.. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం,

విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వెల్లడించారు. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు- చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల మీద కాగితం కనిపించదు.. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్‌ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కర్నూలు చేరుకున్న సీఎం చంద్రబాబుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.



2లో..

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి





2లో..

## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ
మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం
హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొన్నం



2లో..

## ముంబై విమానాశ్రయానికి బాంబు బెదిరింపు
బెదిరింపు మెయిల్ రాకతో పోలీసుల అప్రమత్తం



2లో..

## మిషన్ భగీరథకు మోకాలడ్డు
ఫ్లోరైడ్ ప్రాంతాలకు
విముక్తి పట్టని కాంగ్రెస్
మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

## చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు
హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక



2లో..

# అరెస్ట్‌ల వెనక కుట్ర కోణం

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు
మాజీమంత్రి అంబటి రాంబాబు హెచ్చరిక



గుంటూరు: ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది.. అక్రమ అరెస్టులకు అదరం, బెదరం అని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.. శనివారం గుంటూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుంది.. కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదు అని దుయ్యబట్టారు.. రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారన్న ఆయన.. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి జగన్ ను అక్రమ కేసులతో జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం అన్నారు.. ఏపీ స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైసీపీ నేతలను, వైసీపీ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు అంబటి రాంబాబు..

పులి మీద చంద్ర బాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు.. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుందని వ్యాఖ్యానించారు.. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు..

# ప్రధాని మోడీతో లోకేశ్ కుటుంబం ఆత్మీయ భేటీ


న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీతో ఏపీ మంత్రి నారా లోకేష్ ఫ్యామిలీ భేటీ- అయింది. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఈ భేటీ జరిగింది. శనివారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కుటుంబ సభ్యులు ప్రధానిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్ ప్రధానిని కలిశారు. అమరావతి పునర్నిర్మాణం కార్యక్రమం సందర్భంలో కుటుంబ సమేతంగా వచ్చి తనను కలవాలని నారా లోకేష్‌ను ప్రధాని మోదీ కోరిన నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నారా లోకేష్, బ్రాహ్మణిని కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ప్రధాని మోదీ, దేవాన్ష్‌ను ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని మాట్లాడారు.





2లో..

## ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్
తిరంగా ర్యాలీలో
మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య



# పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు దౌత్యనీతి

విదేశాలకు వివరించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం
ఏడుగురు ఎంపిలతో ఏడు బృందాల ఏర్పాటు
శశిథరూర్, కనిమొళి, సుప్రీయా సూలెలకు చోటు
థరూర్ పేరును కావాలనే ఎంపిక చేసిన ప్రభుత్వం

2లో..



2లో..

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు
కరీంనగర్ వేదికగా కెసిఆర్ ఉద్యమ పిలుపు
అదో చారిత్రక సన్నివేశమన్న కెటిఆర్

ఉదయం




# త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్టుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడించారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యుపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కొత్త రేషన్ కార్డులన్నింటిని ఏటీఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ పక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం -టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశించారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షకు వీలుగా -టెండర్లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు-కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది.రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్దిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు. ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.

# ఆపరేషన్ సిందూర్..సైనికులకు సెల్యూట్



హైదరాబాద్: పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ ప్రదర్శించిన సమయస్ఫూర్తిని మెచ్చుకోవాలన్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్. బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన 'తిరంగా ర్యాలీ'.. సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు కొనసాగింది.

# తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు



హైదరాబాద్: దశాబ్దాలపాటు- దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా, రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం. ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.

# ముంబై విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

ముంబై: ముంబై విమానాశ్రయ పోలీసులకు బాంబు బెదిరింపు ఇమెయిల్ వచ్చింది. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం, ప్రసిద్ధ తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్ ను పేల్చేస్తామని బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, ఈ ఇమెయిల్ నేరుగా పోలీసుల అధికారిక ఇమెయిల్ ఐడికి పంపబడింది. ఉగ్రవాది అఫ్జల్ గురు, సాయిబాబు శంకర్ ఉరిశిక్షలను బెదిరింపు మెయిల్‌లో దుండగులు ప్రస్తావించినట్లు సమాచారం. వారిద్దరిని అన్యాయంగా ఉరితీశారని ఆరోపిస్తూ..ముంబైలోని రెండు ప్రముఖ ప్రదేశాలపై దాడులు చేస్తామని బెదిరించినట్లు- అధికార వర్గాలు తెలిపాయి. బెదిరింపు ఈమెయిల్ అందిన వెంటనే ముంబై పోలీసులు రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. విమానాశ్రయం, హోటల్ ప్రాంగణాలను స్కాన్ చేయడానికి బృందాలను నియమించారు. రెండు ప్రదేశాలలో భద్రతను పెంచారు. ముంబైలోని కీలక ప్రదేశాలలో నిఘా పెంచినట్లు అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతానికి ఎటు-వంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని అధికారులు చెప్పారు. ఈమెయిల్ ద్వారా బెదిరింపు వెనుక ఉన్న వ్యక్తిని గుర్తించడానికి అధికారులు ప్రస్తుతం దర్యాప్తు చేపట్టారు.

# పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు దౌత్యనీతి



న్యూఢిల్లీ: భారత్‌పై ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతోన్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకిని చేసేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం కొందరిని ఎంపిక చేసింది. వీరంతా వివిధ దేశాలకు వెళ్లి పాక్ ఉగ్ర కుట్రలను వివరిస్తారు. ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను శనివారం కేంద్రం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు. ఈ ఏడుగురిలో ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్(భాజపా), బైజయంత్ పాండా (భాజపా) సంజయ్ కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ -ఎస్పీ), శ్రీకాంత్ శిందే (శివసే)లు ఉన్నారు. వీరంతా విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈవిషయంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. ఈ బృందాలు ముఖ్యంగా ఐదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించ నున్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు, పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరించడం, భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత ఇవ్వనున్నారు. అలాగే ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం చేస్తారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును కూడా ఈ సందర్భంగా వివరించడం జరుగుతుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. పాక్‌పై అనేక దౌత్య చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం రద్దు, పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపడం, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టింది. అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసి, ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం విదేశాల రాయబారులు, మంత్రులకు ప్రత్యేక వివరణ ఇచ్చింది. ఆ ప్రతినిధుల బృందాలకు ఏడుగురు ఎంపీలు నాయకత్వం వహిస్తుండగా.. వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ కూడా ఉన్నారు. అయితే కాంగ్రెస్ పంపిన జాబితాలో అసలు థరూర్ పేరు లేకపోవడం గమనార్హం. పాక్‌ను ఎండగట్టేందుకు పంపే బృందం కోసం పేర్లు పంపాలని
కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మే 16న కాంగ్రెస్‌ను కోరగా, అదేరోజున కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ నాలుగు పేర్లు పంపారు. వారిలో కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, రాజ్యసభ ఎంపీ డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్, మరో నేత గౌరవ్ గొగొయ్ ఉన్నారని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ జాబితాలో థరూర్ పేరు లేదు. అయితే శనివారం కేంద్రం విడుదల చేసిన తుది జాబితాలో వారి పేర్లేవీ లేవు. కానీ తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌కు మాత్రం అనూహ్యంగా చోటు- దక్కింది. ఇటీవలి పరిణామాలపై దేశం విధానాన్ని వివిధ దేశాలకు వివరించేందుకు వెళ్తున్న బృందానికి నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నాను. దేశ ప్రయోజనాలతో ముడిపడిన సందర్భాల్లో అక్కడ నా అవసరం ఉంటే.. నేను అందుబాటులో ఉంటా. జైహింద్ అని థరూర్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.



# మిషన్ భగీరథకు మోకాలడ్డు

నల్లగొండ: మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ జరిగేదని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. అయితే కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ కొనసాగించడం లేదన్నారు. ఇంటింటికి నీరు వస్తేనే ఫ్లోరైడ్ దూరం అవుతుందిన జగదీశ్వర్ రెడ్డి అంగీకరించారు. ఇందుకు భగీరథ ఒక్కటే పరిష్కారం అన్నారు. భూగర్భ జలాల వినియోగం తగ్గితేనే ఇది సాధ్యం అన్నారు. శాశ్వత కరువు, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించాలన్న పథకం ముందుకు సాగక పోవడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు శాప విమోచనం కలగడంలేదు. జిల్లాలోని దేవరకొండ, మునుగోడు, ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో పోరాడుతున్నారు. ఫలితంగా నక్కలగండి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించనున్నట్టు ఆనటి కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించి, ముప్పై లక్షలు కేటాయించింది. కానీ ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని నేటికీ పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మంచినీటి లక్ష్యం నెరవేరడం లేదు. శ్రీశైలం ఎడమగట్టు సొరంగం పథకాన్ని చేపట్టి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీరు నల్గొండ జిల్లాలో అదనంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 700 గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో గతంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీశైలం కుడి, ఎడమ కాల్వలకు శంకుస్థాపన చేశారు. అయితే కుడి కాలువ పనులు పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీని పెండింగ్‌లో పెట్టి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరిగింది. శ్రీశైలం సొరంగం పథకాన్ని చేపట్టాలన్న జిల్లా ప్రజల ఆందోళనతో అనుమతిచ్చారు. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించనందున పూర్తికాలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్లు గడిచినా ఈ ప్రాజెక్టు పూర్తికాదు. కాబట్టి తక్షణమే
పూర్తిచేసి అందులో అంతర్భాగమైన నక్కలగండి (లోయర్‌డిండి) రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలి. ఈ పథకంలో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ద్వారావచ్చే నాలుగువేల క్యూసెక్కులలో మూడువేల క్యూసెక్కులను దిగువ డిండి (నక్కలగండి) జలాశయం నుంచి రెండు స్టేజీలలో ఎగువ డిండికి 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 3.4 లక్షల ఎకరాలకు సాగునీరందించే సౌకర్యం ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా వచ్చే నీటిని నక్కలగండి (చందంపేట మండలం) వద్ద 7. టీఎంసీల సామర్థ్యంతో లోయర్ డిండి రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఎడమ కాలువ ద్వారా ఏఎమ్మార్పీకి
సరఫరా చేస్తారు. గోనబోయినపల్లి సమీపంలోని మేళ్లచెరువును మిడ్ డిండి రిజర్వాయర్‌గా 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు. మిడ్ డిండి నుంచి 12.75 కిలోమీటర్ల సొరంగం ద్వారా పంప్‌హౌస్‌కు నీటిని విడుదల చేసి, అక్కడి నుంచి 560 మీటర్ల పొడవు, మూడుమీటర్ల వ్యాసార్థం కలిగిన ఆరు పైపుల ద్వారా 134 మీటర్ల ఎత్తు నుంచి అప్పర్ డిండికి సరఫరా చేస్తారు. ప్రస్తుత డిండి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 7.2 టీఎంసీలకు పెంచుతారు. మధ్య డిండి రిజర్వాయర్ నుంచి .7 కిలోమీటర్ల పొడవు కాల్వలు తవ్వుతారు. ఈ కాలువకు మధ్యలో కాసారం, దేవరకొండ, సామలపల్లి గ్రామాల వద్ద 7 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇవేగాక మైనంపల్లి, ఉప్పువాగు, నాంపల్లి, ఇర్విన్ వద్ద కూడా రిజర్వాయర్లు ఏర్పాటు- చేస్తారు. మిడ్ డిండి ద్వారా డిండి, దేవరకొండ, చందంపేట, గుర్రంపోడ్, ఉప్పువాగు, నాంపల్లి, మునుగోడు, చండూరు, కనగల్లు, నల్గొండ మండలాలలో సుమా రు 90,500 ఎకరాలు, అచ్చంపేట మండలంలో 1000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నల్గొండ జిల్లాలో పశ్చిమ భాగంగా ఉన్న దేవరకొండ, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాల్లో 14 కరువు పీడిత మండలాలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఐదు మండలాల్లో సాగు, తాగునీరు అందించే ఈ పథకానికి ప్రణాళిక చేశారు.

# సిఎంతో నోబెల్ గ్రహీత అభిజిత్ భేటీ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థికశాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్టు- చెప్పారు. ఈ బోర్డులో భాగస్వామ్యం కావాలని అభిజిత్ బెనర్జీని కోరగా.. అందుకు ఆయన అంగీకరించారు. ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని సలహా ఇచ్చారు.
ఆర్థిక శాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పథకాలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాసేపు ముచ్చటించారు. శనివారం బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఆదాయాన్ని పెంచేందుకు ఉన్న మార్గాలు, ఆర్థిక క్రమశిక్షణ, పట్టణాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టించడంతో పాటు తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. శతాబ్దాల చరిత్ర ఉన్న హైదరాబాద్ విజన్ ను, ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆయనకు వివరించారు. తెలంగాణకు సంబంధించిన విశిష్టతను, ఇక్కడున్న అనుకూలతలను ప్రపంచమంతటా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతుల సాధికారత, యువతకు ఉద్యోగాలతో పాటు స్కిల్ డెవెలప్మెంట్ దిశగా ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యలను ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు- చేయనున్న తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డులో భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిజిత్ బెనర్జీని ఆహ్వానించారు. భవిష్యత్తు విజన్ రూపకల్పనలో ఇతర ప్రముఖులతో పాటు- తమ అనుభవాలను పంచుకోవాలని కోరారు. గొప్ప విజన్ తో ముందుకు సాగుతున్నారని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు బోర్డులో చేరడానికి సమ్మతించారు. పోలీస్, మున్సిపల్ శాఖల్లో ట్రాన్స్జెండర్ల నియామకం, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్ గా అభివృద్ధి చేసే ప్రణాళికను ఎంచుకోవటం, స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అద్దం పట్టిందని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రిని అభినందించారు. భారత్ ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. అత్యాధునిక సాంకేతికత, సోషల్ మీడియా, మార్కెటింగ్ నైపుణ్యాలతో వారిని వృద్ధి చేయాలన్నారు.

# కాల్వల నిర్వహణను పట్టించుకోని వైకాపా: నిమ్మల

భీమవరం: వైకాపా హయాంలో కాల్వల నిర్వహణ పనులు కూడా పట్టించుకోలేదని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. కాల్వలు పూడుకుపోయి ఆయకట్టుకు సక్రమంగా నీరు అందని దుస్థితి ఏర్పడిందన్నారు. చిన్నతరహా నీటిపారుదలను విస్మరించారని మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పంట కాల్వలు, డ్రెయిన్ల మరమ్మతులకు కూటమి ప్రభుత్వం రూ.344 కోట్లు కేటాయించినట్లు- చెప్పారు. కాల్వల నుంచి మట్టి, తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపట్టామని, ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు- తెలిపారు. కాల్వల వెంబడి గ్రావెల్ రోడ్లు, కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తుందని అన్నారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అన్నారు.

# చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

హైదరాబాద్: నగరంలోని చెరువుల్లో మట్టి, నిర్మాణ వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువులపై నిఘా ఉంటుందని, మట్టిపోసిన వారిని సాక్ష్యాధారాలతో పట్టు-కుని క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. పలు రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టు ప్రతినిధులతో హైడ్రా కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన రంగనాథ్.. చెరువుల పరిరక్షణపై దిశానిర్దేశర చేశారు. బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టర్లు కలిసి.. మట్టిని ఎక్కడపోయాలో ముందుగానే ఒక అవగాహనకు రావాలని సూచించారు. అలా కాదని ఎవరికి వారు మట్టిని తరలించే పని కాంట్రాక్టర్‌కు అప్పగించాం.. ఆయన ఎక్కడ పోస్తే మాకేంటి అనేలా వ్యవహరిస్తే అందరిపైనా కేసులు పెడతామని హెచ్చరించారు. ట్రాన్స్‌పోర్టు ఖర్చులు మిగులుతాయని దగ్గర్లోని చెరువుల ఒడ్డున పడేస్తే వాహనాలు సీజ్ చేయడంతోపాటు డ్రైవర్, వాహన యజమాని, మట్టిని ఎక్కడి నుంచి తెస్తున్నారో సదరు నిర్మాణ సంస్థ యజమానిపై కూడా క్రిమినల్ కేసులు పెడతామన్నారు. శిఖం భూముల్లో కూడా మట్టి నింపరాదని సూచించారు. హైడ్రా పోలీసు స్టేషన్ కూడా అందుబాటు-లోకి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా చెరువుల్లో మట్టిపోస్తున్నట్లు- గమనిస్తే హైడ్రా ఫోన్ నెంబర్ 9000113667తో పాటు- ఎక్స్ అకౌంట్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

# యువత ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి పై దృష్టి సాధించాలి.

ఉదయం న్యూస్ వనపర్తి.



%MLA% మేఘారెడ్డి యువత ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగ పరుచుకుంటూనే స్వయం ఉపాధిపై దృష్టి సారిస్తే భవిష్యత్తు బాగుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గపేర్కొన్నారువనపర్తి పట్టణం జంగిడి పురంలో పామిరెడ్డిపల్లి గ్రామ యువకుడు పానుగంటి భాస్కర్ ఏర్పాటు చేసుకున్న “టీ స్టాల్ “ను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శనివారం ప్రారంభించారుయువకులు స్వయం ఉపాధి పై దృష్టి సారించి సన్మార్గంలో నడిస్తూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలని టీ స్టాల్ ఏర్పాటు చేసుకున్న భాస్కర్ తో పాటు పలువురు యువకులను ఆయన అభినందించారుకార్యక్రమంలో వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్లు, లక్కాకుల సతీష్, పామిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం, తిక్కన్న, మణిగిల్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి జిల్లా ఎస్పీ:

ఉదయం న్యూస్ వనపర్తి

రావుల గిరిధర్ ఐపీఎస్ పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి. ఏఎస్సై నుండి ఎస్సైలుగా పదోన్నతి పొందిన (4) పోలీసులను అభినందించి పదోన్నతి చిహ్నాన్ని అలంకరించిన ఎస్పీ.

పోలీసు వ్యవస్థలో నిరంతరంగా సేవలందించి ఈరోజు పదోన్నతి పొందుతున్న రేవల్లి పోలీస్టేషన్ ఏఎస్సై, పి, మల్లయ్య , వీపనగండ్ల పోలీస్టేషన్ ఏఎస్సై, ఎ,చంద్రారెడ్డి, పెద్దమందడి పోలీస్టేషన్ ఏఎస్సై,మహ్మద్ నాయీముద్దీన్, చిన్నంబావి పోలీస్టేషన్ ఏఎస్సై, జయన్నలు, ఎస్సైలుగా, పదోన్నతి పొందిన పోలీసులు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పదోన్నతి పోలీసులకు ఎస్పీ పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసుశాఖలో పదోన్నత్తులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, మర్యాదలు లభిస్తాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వు ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు,జపదోన్నతి పొందిన ఎస్సైలు మరియు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# పిడుగురాళ్లలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 17




: పిడుగురాళ్ల పట్టణంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక 12వ వార్డు 7వ సచివాలయం నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను నిర్వహించబడినది. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు బీట్ ది హీట్ కార్యక్రమం లో భాగంగా వేసవికాలంలో ఎండ వేడిని తగ్గించటకై తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యలు, తీసుకోవలసిన ఆహారము మొదలగు విషయములను వైద్యాధికారిణి డాక్టర్ కె. మేఘమాల ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమం నందు 11వ,12వ వార్డు ఇన్ ఛార్జ్ లు మొగిలి ఏడుకొండలు, వి రామకృష్ణ , వైద్య సిబ్బంది డి బాబు, సచివాలయ అడ్మిన్ సిహెచ్ వినయ్ కుమార్, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సెక్రటరీ జానీ భాష , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీవీరభద్రస్వామి ఆలయంలో వెండి కిరటం అపహరణ

నందవరం(ఉదయం న్యూస్)

మండల పరిధిలో కోట వీధిలో శ్రీవీరభద్ర స్వామి ఆలయంలో చోరీ జరిగినట్లు ఆలయ కమిటీ సభ్యులు సంపత్ గౌడ్ చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు..శనివారం మధ్యాహ్నం దేవాలయంలో చోరీ జరిగినట్లు ఆయన చెప్పారు.స్వామి వారికి ఆభరణాలు,కిరీటము 1 కేజీ 75 తులాలు చేపించడం జరిగింది. దొంగలించబడిన కిరటం 70 తులాలు ఉండొచ్చన్నారు.స్వామి వారిపై ఉన్న ఆభరణాలను కూడా దొంగలించే ప్రయత్నం చేశారు.అది రాకపోవడంతో అలానే వదిలేశారని తెలిపారు.గర్భగుడి తాళాలు ప్రతిరోజు దేవాలయంలో ఒకచోట భద్రపరిచే వాల్లము.దాన్ని గమనించిన వ్యక్తులు కిరటాన్ని దొంగలించి తాళన్ని అదే స్థానం ఉంచి వెళ్లారని తెలిపారు.దేవాలయ పూజారి యధావిధిగా మూడు గంటల సమయాన స్వామి వారికి పూజలు నిర్వహిస్తుండగా స్వామి వారి కిరటం దొంగలించబడిందన్న విషయాన్ని మాకు తెలిపారన్నారు.మేము పరిస్థితిని పరిశీలించి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.



# తాలూ, తరుగుతో సతాయిస్తే ఊరుకునేది లేదు




ధాన్యం సేకరణ జరిగిన వెంటనే రైతుకు రషీద్ తప్పకుండా ఇవ్వాలిబకాయి పడ్డ రైస్ మిల్లర్లు వెంటనే బకాయి మొత్తాన్ని చెల్లించాలికాదు కూడదంటే కఠిన చర్యలు తప్పవుసమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి వరి కొనుగోలు కేంద్రంలో తూకం చేసినప్పుడే తాలు, తరుగుతో కలుపుకొని ఎన్ని క్వింటాళ్ల ధాన్యం తూకం చేశారో రైతుకు రశీదు ఇవ్వాలని నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు శనివారం సాయంత్రం వనపర్తి పట్టణంలోని కల్యాణ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి అధ్యక్షతన వరి ధాన్యం కొనుగోలు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు పై సమీక్ష సమావేశం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారు, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి గారు పాల్గొని సమీక్షించారు ఈ సమీక్ష సమావేశం ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గత రబీ సీజన్ లో 90 వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం రబీ లో 3.90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయినట్లు తెలిపారు. అత్యధిక స్థాయిలో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు ఇవ్వడంలో ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య ఉన్నట్లు స్పష్టమవుతుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన తర్వాత సరైన తేమ, తాలు చూసి ఎన్ని క్వింటాళ్ల ధాన్యం ఉందో కొనుగోలు కేంద్రంలోనే రైతుకు రశీదు ఇవ్వాలని అంతే తప్ప రైతు ఎట్టి పరిస్థితుల్లోనూ మిల్లుకు వెళ్లారని ఆదేశించారు. మిల్లర్లు వారి మిల్లు వద్ద ఆగి ఉన్న లారీలను ఉదయం లోగా దించుకొని లారీలను పంపించాలన్నారు.

ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ వద్ద ఒక్కొక్కరి దగ్గర 50 లారీలు ఉండాల్సి ఉండగా సరిపడ లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా వడ్లు మిల్లు వద్దకు వెళ్లిన తర్వాత తరుగు తీయడానికి ఒప్పుకుంటేనే దించుకుంటామని రైతులకు ఇబ్బందులు పెట్టడంతో లారీలు సకాలంలో అన్లోడ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు కొనుగోలు చేసిన వడ్లకు ట్రక్ షీట్ నమోదు అయిన దానికి పొంతన లేదని స్పష్టం చేశారు వరి కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమైన సమీక్ష సమావేశానికి %×ఖూ% ,నిర్వాహకులు, %ూాజూ% నిర్వాహకులు, %ూజూ% లు కాంట్రాక్టర్లు అందరూ రాకుండా కొందరే రావడం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు వర్షా కాలం వచ్చేస్తుందని రైతులు కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడిచి నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.700 కోట్ల రూపాయల బకాయి పడ్డ మిల్లర్లు వెంటనే బకాయిలను చెల్లించాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ కొంతమంది మిల్లర్లు కావాలని తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు పెడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని సూచించారు.ఏ రైతు కూడా పొట్టు అమ్ముకొని బతకాలని కోరుకోరని అందువల్ల రైతులకు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. రైతు ఎట్టి పరిస్థితుల్లో మిల్లుకు వెళ్ళవద్దని కొనుగోలు కేంద్రంలోనే రసీదు తీసుకోవాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 1.76 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు కొనుగోలు చేసిన వడ్లకు రూ. 274 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు మరో 80 నుంచి లక్ష టన్నుల వడ్లు మార్కెట్ కు వచ్చే అవకాశం ఉందన్నారు. ట్రాన్స్పోర్ట్ అధికారి సహకారంతో 500 లారీలు ధాన్యం సరఫరాకు పెట్టుకోవడం జరిగిందని, రాబోయే 8 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య పై అధికారులు దృష్టి సారించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లపై కూడా సమీక్ష నిర్వహిస్తూ మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్టుగా గా 1208 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 116 ఇళ్ళు బేస్మెంట్ వరకు పూర్తి చేయడం వల్ల వాటికి డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు రెండవ విడతలో నియోజకవర్గానికి 3500 ప్రకారం జిల్లాలో 5825 ఇళ్ళు కట్టడానికి లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. రెండవ విడతలో గ్రామస్థాయిలో దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. పరిశీలన పూర్తి అయ్యాక ఇంచార్జి మంత్రి ఆమోదం పొందినవి గ్రామ సభలో ప్రచారం చేసి లబ్ధిదారులను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు ఈ సమీక్ష సమావేశంలో డి.సి. సి బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదినీ రెడ్డి, %ూజజ% సభ్యులు శంకర్ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్లు రామకృష్ణారెడ్డి విజయ వర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం , మదనాపూర్, కొత్తకోట మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్ లు, డీఆర్డిఒ ఉమాదేవి, హౌసింగ్ పి.డి పర్వతాలు, తహసిల్దార్, ఎంపీడీఓ లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, మిల్లర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర పార్క్‌ను సుందరీకరించండి








## స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర పార్క్ కు భూమి పూజ చేసి పైలాన్ ఆవిష్కరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు

కర్నూలు, మే:- 17:

ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర పార్క్ ను సుందరీకరించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు . శనివారం కర్నూలు నగరంలోని ధనలక్ష్మి నగర్ జై రాజ్ ఇస్పాత్ లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (%జూ=%) నిధులలో భాగంగా 67 సెంట్ల విస్తీర్ణంలో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న “స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర పార్క్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, అధికారులతో కలిసి పైలాన్ ను ఆవిష్కరించారు. పార్క్ విస్తీర్ణం, సుందరీకరణ గురించి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...సాయంకాలం ప్రజలు వచ్చి ప్రశాంతంగా కూర్చునే విధంగా ఈ పార్కును అభివృద్ధి చేయాలని, అందుకనుగుణంగా రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు పొంగూరు నారాయణ సూచనలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించారు...రెండు నెలల్లో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ఉద్యానవనం అభివృద్ధి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పార్కులో సోలార్ లైటింగ్, ఫిట్నెస్ జోన్, మల్టీపర్పస్ లాన్, సీనియర్ సిటిజెన్ ఏరియా, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, సిట్టింగ్ బెంచెస్, వాకింగ్ ట్రాక్, స్టోన్ గ్రావెల్ బెడ్ ఏర్పాటు చేసి బెస్ట్ పార్కుగా తీర్చిదిద్దాలన్నారు. పార్క్ నిర్వహణ కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమం ఈ పార్కు లో చాలా బాగా చేయించాలని అధికారులను ఆదేశించారు.. రాత్రి సమయంలో ఎటువంటి కార్యకలాపాలు జరగకుండా గేట్ లను మూసి వేయాలన్నారు.. అనంతరం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ఉద్యానవనం సుందరీకరణ వివరాలను ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాసులు ఫ్లెక్సీ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు వివరించారు.. అనంతరం ముఖ్యమంత్రి పార్కు లో చెట్టును నాటారు..ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి భరత్, న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు యన్. యం.డి ఫరూక్, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, నంద్యాల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటేల్ , జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య, ఎమ్మెల్సీ బి.తిరుమల నాయుడు, ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ యం. కె. వి శ్రీనివాసులు,

టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్క రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కే.యి శ్యామ్ కుమార్, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి. పార్ధ సారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్, మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## పద్మశాలి కల్యాణ మండపానికి బుట్టా ఫౌండేషన్ వారు రూ.4 లక్షల విలువైన జనరేటర్ విరాళం - బుట్టా శివ నీలకంఠ, విశ్వనాథ్ రమేష్ ఆధ్వర్యంలో జనరేటర్ ప్రారంభోత్సవం

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు, మే 17:**

స్థానికంగా ఉన్న పద్మశాలి కల్యాణ మండపంలో విద్యుత్ విఘ్నాలు లేకుండా కార్యాచరణ కొనసాగించేందుకు బుట్టా ఫౌండేషన్ నుండి రూ.4 లక్షల విలువైన జనరేటర్‌ను విరాళంగా అందించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ జనరేటర్‌ను బుట్టా ఫౌండేషన్ అధినేత, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులు విశ్వనాథ్ రమేష్ గారు సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా బుట్టా శివ నీలకంఠ గారు మాట్లాడుతూ %-%"సమాజ హితం కోసం పని చేయడం మన బాధ్యత. ప్రజలకు ఉపయోగపడే స్థలాల అభివృద్ధి కోసం బుట్టా ఫౌండేషన్ తరపున విరాళాలు అందించడం గర్వంగా భావిస్తున్నాం. పద్మశాలి కళ్యాణ మండపం వంటి సామాజిక కేంద్రాలకు సాంకేతిక వసతులు కల్పించడం వల్ల ప్రజలకు నిరంతర సేవలు అందడం సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.విశ్వనాథ్ రమేష్ గారు మాట్లాడుతూ పద్మశాలి సంఘం తరపున బుట్టా ఫౌండేషన్ అధినేతలు శ్రీ బుట్టా శివ నీలకంఠ,శ్రీమతి బుట్టా రేణుక దంపదులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పద్మశాలి సంఘం సమాజానికి అందిస్తున్న సేవల మరింత సమర్థవంతమైన నిర్వహణకు ఈ జనరేటర్ ఉపయోగపడుతుంది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పట్ల చూపుతున్న నిబద్ధతకు ఇది ప్రతిరూపం" అని వివరించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ %ఽ% వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్, పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శులు విశ్వనాథ్, మహబూబ్ బేగ్, వెంకటాపురం రాజు, పద్మశాలి సంఘం ట్రెజరర్ ఊరుకుందు, బౌద్ధ సంఘం అధ్యక్షులు సిపి. రంగస్వామి, ఉపాధ్యక్షులు శ్రీరాములు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి...

**కొలిమిగుండ్ల, మే 17,(ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం నాడు పర్యటించారు. గ్రామానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు పూలతో ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా భారత దేశ సైనికులకు మద్దతుగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రజలకు తన ప్రసంగాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి. ఆర్. లక్ష్మీరెడ్డి, జయలక్ష్మి రెడ్డి, పులి ప్రకాశ్ రెడ్డి, మూలే హుస్సేన్ రెడ్డి, నంద్యాల నారాయణరెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, తోట అమర్నాథ్ రెడ్డి, తోట నాగ మల్లారెడ్డి, బాయికాటి బ్రదర్స్, బాలస్వామి రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కలవటాల కృష్ణ రంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, లోకనాథ్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, దాసరి గోపాల్, కోటపాడు శివరామిరెడ్డి, మూల శివారెడ్డి, సూరి, వెంకటేశ్వర్లు, బెలుం రఘురామిరెడ్డి, తపాలా హుసేని, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, కత్తి రామదాసు, పెద్దవెంతుర్ల చెన్నారెడ్డి, కొలిమిగుండ్ల అందే రాము, బొట్టు స్వామి, వెంకటరాముడు, మంధా విజయ్, ఎర్రగుడి రాజగోపాల్, నిమ్మకాయల దస్తగిరి,

ఇటిక్యాల శివారెడ్డి, శివప్రసాద్ రెడ్డి, నరసింహారెడ్డి, విజయ్, టిడిపి యువ నాయకుడు వేణుయాదవ్, పి.చిన్నపరెడ్డి, సూరపురెడ్డి విశ్వనాథరెడ్డి, కళ్యాణ్ రెడ్డి, సురేష్ నాయుడు, కొండారెడ్డి, నంద్యాల ప్రసాద్, తోట పరమేశ్వర్ రెడ్డి, మహిళ నాయకురాలు రమణమ్మ, తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డి, ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, వీఆర్వోలు, ఇంకా మండలంలోని అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శులు హరిప్రసాద్ గోవర్ధన్ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లాలో మొదటిసారిగా ఈనెల 27 28 29 మూడు రోజులు పసుపు పండుగ మహానాడు జరగబోతుంది తెలుగుదేశం 43 సంవత్సరాల చరిత్రలో మొదటిసారిగా కడప లో మహానాడు నిర్వహించడం జిల్లా వాసులకే కాక రాయలసీమ వాసులకు గర్వకారణం గా భావిస్తున్నాం కావున అందరం కలిసి మహానాడును విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శులు హరిప్రసాద్ గోవర్ధన్ రెడ్డి కోరారు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరుతున్నాం ముఖ్యంగా ఈ కార్యక్రమానికి మన రాష్ట్రం నుండి కాక పక్క రాష్ట్రాల నుండి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు హాజరవుతారు కాబట్టి ముఖ్యంగా లాడ్జి యాజమాన్యాలకు రవాణా వారికి విన్నవించుకోవడం

ఏమనగా అధిక ధరలతో ఎవరిని ఇబ్బంది పెట్టకండి మన జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా సహకరించాలని వేడుకుంటున్నాం ఈ మహానాడుతో జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుంది ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మహానాడులో ప్రకటించనున్నారు కావున ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు

## కడప మేయర్ పై అనర్హత వేటుతో

### స్థానిక ప్రజాప్రతినిధుల్లో బయటికి చెప్పుకోలేని వణుకు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




**ఇప్పుడు బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వంతు? బద్వేల్ లో ముఖ్య నేతల కుటుంబీకుల పేరుతో కోట్ల రూపాయలు విలువచేసే పనులు దాదాపు 130 కోట్ల రూపాయలు దోచుకున్న బద్వేలు మున్సిపల్ చైర్మన్?ఇప్పుడు 1955 యాక్ట్ పై సర్వత్ర చర్చ**

కడప మేయర్ సురేష్ బాబు పై వేటు వేయడంతోఇప్పుడు 1955 యాక్ట్ పై సర్వత్ర చర్చ నడుస్తుంది 36 లక్షల రూపాయలు తన కుటుంబీకుల పేరుతో దాదాపు 36 లక్షల రూపాయలు విలువ చేసే కాంట్రాక్ట్ పనులు చేశారని ఇది నిబంధనలకు విరుద్ధమని విజిలెన్స్ అధికారులు తేల్చడంతో కడప మేయర్ సురేష్ బాబు పై రెండు రోజుల క్రితం వేటు పడింది తాజాగా బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి 100 కోట్ల రూపాయల ఖర్చుతో 13 ప్యాకేజీల పేరుతో బద్వేల్ లో పనులు చేశారు ఇవే కాకుండా చాలా పనులు ఆయన చేయడం జరిగింది శ్రీ విష్ణు శ్రీరామ్ కన్స్ట్రక్షన్ పేరిట బద్వేలు మున్సిపాలిటీలో దాదాపు 100 కోట్ల రూపాయల ఖర్చుతో 13 ప్యాకేజీలతో పనులు చేపట్టారు శ్రీ విష్ణు శ్రీరామ్ కన్స్ట్రక్షన్ డైరెక్టర్ గా మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి సతీమణి మమత కుమారుడు శ్రీ వర్ధన్ రెడ్డి పేరిట పనులు చేశారని చర్చ నడుస్తుంది బద్వేలు మున్సిపాలిటీలో 35 వార్డులు ఉన్నాయి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో బద్వేల్ కు ఉప ఎన్నికలు వచ్చాయి ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి 100 కోట్ల రూపాయల పనులకు భూమి పూజ చేశారు ఈ పనులను మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి కుటుంబమే చేసిందని సమాచారం కడప మేయర్ పై వేటు పడడంతో

కోట్లాది రూపాయల పనులు జరిగిన బద్వేలు మున్సిపాలిటీ పై ఇప్పుడు చర్చ జరుగుతుంది

బద్వేల్ మున్సిపాలిటీలో చైర్మన్ కుటుంబీకులు పనులు చేసింది నిజమైతే కడప ఫలితమే ఇక్కడ రిపీట్ అవుతుందని అంటున్నారు సుమారు 40 లక్షల రూపాయల పనులకే కడప మేయర్ పై వేటు పడితే ఇక భారీ స్థాయిలో చేపట్టిన బద్వేల్ లోని పనుల పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అనే చర్చ ఇప్పుడు రసవత్తరంగా నడుస్తుంది కాగా బద్వేల్ మున్సిపాలిలో చైర్మన్ రాజగోపాల్ రెడ్డి కుటుంబీకులు చేసిన పనులపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు సమాచారం

## కోవెలకుంట్లలో బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఐ. వి. ఉగ్రసేనారెడ్డి...

**కొలిమిగుండ్ల, మే 17, (ఉదయం న్యూస్):**





కోయిలకుంట్ల పట్టణంలోని శ్రీ పాండురంగ స్వామి తిరుణాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బండలాగుడు పోటీలను శనివారం నాడు వైభవంగా నిర్వహించారు. ఈ బండలాగుడు పోటీలను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఐవి. ఉగ్రసేనారెడ్డి శనివారం నాడు పాల్గొన్నారు. అనంతరం అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఐ. వి. ఉగ్రసేనారెడ్డి, బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన వృషభరాజముల యజమానులకు మొదటి బహుమతిని 60,000 రూపాయలు నగదును వారికి అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఐ.వి. ఉగ్రసేనారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, పొట్టిపాడు సుబ్బారెడ్డి, బివి సుబ్బారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు రైతు సంఘం నాయకులు పట్టణ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కడపకు హెూంమంత్రి అనిత

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



రాష్ట్ర హెూంశాఖా మంత్రి అనిత ఈ నెల 18వ తేదీన కడపకు రానున్నారు. ఆమె హైదరాబాద్ నుండి ఆదివారం కడప విమానాశ్రయానికి చేరుకుంటారు. సాయంత్రం 4 గంటలకు నగర శివార్లలోని పబ్బాపురంలో మహానాడు నిర్వహించే ప్రాంగణాన్ని పరిశీలిస్తారు. అక్కడే సంబంధిత పోలీసు అధికారులతో సమీక్షిస్తారు. తిరిగి కడపలోని రాష్ట్ర అతిథిగృహానికి చేరుకుని స్థానికంగా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## 515 మంది లబ్ధిదారులకు 2 బిహెచ్ కె పట్టాలు పంపిణీ:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



బోజగుట్ట లబ్ధిదారులకు ర్యాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా కేటాయింపులువివక్షకు తావు లేకుండా అర్హతను బట్టి కేటాయింపులు.రాబోయే కాలంలో హైదరాబాద్ నగరంలో అనేక ఇల్లు నిర్మిస్తాంరెచ్చగొట్టి నిర్మాణాలను అడ్డుకుంటే కఠినంగా వ్యవహరిస్తాం.

మంత్రి పొన్నం ప్రభాకర్‌పేదల సంక్షేమమే ధ్యేయంగా వివక్షకు తావు లేకుండా అర్హతను బట్టి పారదర్శకంగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తున్నామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాంపల్లి నియోజకవర్గంలోని బోజాగుట్ట 515 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు నాంపల్లి శాసనసభ్యులు మాజీద్ హుస్సేన్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. నిష్పక్షపాతంగా ఎక్కడ కూడా రాజీ పడకుండా అర్హులైన అందరికీ రెండు పడకల గదుల ఇళ్ళను అందించడం జరుగుతుందని, రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా వికలాంగులు, ఒంటరి మహిళలకు కింది ఫ్లోర్ లలో కేటాయించడం జరిగిందని తెలిపారు.

ఇళ్ల పట్టాలకు సంబంధించి రాండమైజేషన్ జరిగిందనీ తెలుపుతూ అర్హతలు, క్యాటగిరి బట్టి ఇండ్లు లబ్ధిదారులకు అందాతాయని పేర్కొన్నారు. అదేవిధంగా బోజగుట్ట లో ఇళ్లు పొందిన వారు అందరికీ అవగాహన కల్పించడం తో పాటు, ఆ ప్రాంత ప్రజలలో కూడా లబ్ధిదారులు అవగాహన కల్పించాలని సూచించారు. పట్టాలు అందుకున్న ప్రతి ఒక్కరికి 6నెలల్లో 73 బ్లాక్సు నిర్మించి 1800 మందికి అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ఆ ప్రాంతంలోని కొంత మంది ఇళ్ల నిర్మాణం చేపట్టకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి దృష్టికి రాగా ఇబ్బందులు సృష్టిస్తే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు.

హైదరాబాద్ లో ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ చేపట్టలేక పోయామని ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పంపిణీ ప్రక్రియ చేపట్టడం జరిగిందని సన్న బియ్యం లబ్ధిదారు ఇండ్లలో భోజనం చేయడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి వివరించారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అల్పాహారం ఇచ్చేలా కార్యక్రమం కూడా ప్రభుత్వ పరిశీలన ఉందని, కూలి పని చేసుకునే వారి పిల్లలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, పిల్లల బాగోగులు కేంద్రాలే చూసు కుంటాయని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

తెలంగాణలో అర్హత కలిగిన ప్రతి యువతకు బాసటగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నామని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలలలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు.

పెండింగ్ లో ఉన్న 26 వేల ఇళ్లను పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు.

హైదరాబాద్ లో ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలంటే స్థలాలు లేకపోవడంతో రెండు పడకల గదుల ఇళ్లకు ప్రాధాన్యత పెరిగిందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పేదల పక్షాన అండగా నిలబడాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి హెచ్చరించారు.

బోజగుట్ట లో శాంతి భద్రతల సమస్య లేకుండా సమస్యల పరిష్కారం చేయటంతో పాటు పేదలను ఆదుకుంటామని మంత్రి వివరించారు.

ప్రభుత్వం అర్హత గల పేదలు అందరికీ కొత్తగా రేషన్ కార్డులు అందిస్తుందని అలాగే యూనిట్ల సంఖ్య పెంచటం జరుగుతుందని మంత్రి తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలల టీచర్ల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని

### జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి సందర్శించారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించ బడుతున్న గణితము మరియు ఆంగ్ల ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని, ఉద్దేశించి మాట్లాడుతూ. టీచర్లు బలోపేతం అయితే పిల్లలు బలోపేతం అవుతారు తద్వారా ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ పటిష్టం అవుతుందని సూచిస్తూ, శిక్షణలో భాగంగా కంటెంట్, ఐసిటి మరియు మెథడాలజీకి సంబంధించిన ఇచ్చినటువంటి అంశాలను చక్కగా తెలుసుకొని, వాటిని పాఠశాలల్లో అమలు చేయవలసిందిగా సూచించారు. అంతేకాకుండా ఆంగ్ల ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ. పిల్లలు విస్తృతంగా చదివేల ప్రోత్సహించి వీలైనంత మటుకు, గ్రామరు మరియు స్పోకెన్ ఇంగ్లీష్ అంశాలపై దృష్టి పెట్టి, పిల్లవాడు స్వీయ పాఠకుడు అయ్యేలా శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను కోరారు. గణిత ఉపాధ్యాయులు లాజికల్ మాథెమాటిక్స్ పై దృష్టి, పెట్టి గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు మరింత నైపుణ్యవంతులుగా తయారు చేసేలా, శిక్షణ పొందుతూ, చక్కని ప్రణాళికతో బోధిస్తూ శిక్షణానంతరం వాళ్ళల్లో వచ్చిన మార్పుని, మరియు ఎలాంటి ప్రాక్టీసెస్ చేస్తున్నారు అన్న అంశాన్ని, ఇంపాక్ట్ స్టడీ లాగ నిర్వహించి రాబోయే కాలంలో మరింత నైపుణ్యవంతమైనటువంటి శిక్షణను తీసుకోవాల్సిందిగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 20న మండల సర్వసభ్య సమావేశం.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివెళ్ల :- మండల సర్వసభ్య సమావేశం ఈనెల 20 న నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఉదయం 11 గంటలకు ప్రారంభం అయ్యే సర్వసభ్య సమావేశానికి ప్రతి ప్రభుత్వ శాఖ నుండి అధికారులు హాజరుకావాలని ఎంపీపీ తెలియజేశారు. ప్రస్తుతం ఖరీఫ్ కు సన్నద్ధం అవుతున్న అన్నదాతను దృష్టిలో పెట్టుకొని సమగ్ర సమాచారంతో సంబంధిత అధికారులు హాజరుకావాలని, అభివృద్ధి సంక్షేమం ఉపాధి అవకాశాలపై సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని సూచించారు. అధికారులు ప్రజా ప్రతినిధులు శిరివెళ్ల మీడియా ప్రతినిధులు సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని తెలియజేశారు..

## సరస్వతి పుష్కరాల్లో భాగంగా శనివారం ఉదయం కాళేశ్వరము

**ఉదయం న్యూస్ వనపర్తి.**



సరస్వతి పుష్కరాల్లో భాగంగా శనివారం ఉదయం కాళేశ్వరము లో సరస్వతి ఘాట్ లో సోదరుడు మల్లు ప్రసాద్ తో కలిసి పెద్దలకు పిండప్రదానం నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. అనంతరం పుష్కర ఘాట్ లో స్నానమాచరించి కాళేశ్వర శివాలయం లో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిప్యూటీ సీఎం తోపాటు మంత్రి శ్రీధర్ బాబు mla లు rajthakoor, గండ్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఉమ్మడి కడప జిల్లాలో 13 మంది తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

అసైన్డ్ భూముల ఫ్రీ హెూల్డ్ విషయంలో నిబంధనలు అతిక్రమించారని జిల్లాలోని 13 మంది తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. గతంలో 20 ఏళ్ల కాలపరిమితితో అసైన్డ్ భూముల పై రైతులకు యాజమాన్య హక్కులు కల్పిస్తూ చట్ట సవరణలు చేసిన విషయం తెలిసిందే. అసైన్డ్ భూములను ఫ్రీ హెూల్డ్ చేయడంలో అవకతవకలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు రావడంతో ఉమ్మడి కడప జిల్లా జిల్లా రెవెన్యూ యంత్రాంగం విచారించింది. అప్పట్లో ఆయా మండలాల్లో పనిచేసిన తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అప్పట్లో తహసీల్దార్లుగా పనిచేసిన అనూరాధ (మైదుకూరు), వి.గంగయ్య (పోరుమామిళ్ల) మధుసూదన్ రెడ్డి (బద్వేల్), విజయకుమారి (వీఎన్‌పల్లె), లక్ష్మీనారాయణ (లింగాల), మహబూబ్ బాషా (సింహాద్రిపురం), గుర్రప్ప (జమ్మ లమడుగు), ఉదయభాస్కర్ రాజు (పెండ్లిమర్రి), సువర్ణ (బి.మఠం), సరస్వతి (కమలాపురం) రామచంద్రుడు (కాశినాయన), వెంకటసుబ్బయ్య (వేముల), శంకర్రావు (వల్లూరు) లు షోకాజ్ నోటీసులు అందుకున్న వారిలో ఉన్నారు. ప్రధానంగా మైదుకూరు, లింగాల, బి.మఠం, జమ్మలమడుగు మండలాల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు తెలిసింది.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

పంజాగుట్ట నుండి లక్డికపూల్ లో హైదరాబాద్ కలెక్టరేట్ వరకు ఆర్టీసీ బస్సులో టికెట్ తీసుకొని ప్రయాణం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్.
ఆర్టీసీ బస్సులో మహిళా ప్రయాణికులతో ముచ్చటించిన మంత్రి పొన్నం ప్రభాకర్.
మహా లక్ష్మి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని ప్రతి రోజు ఉద్యోగాలు చేసే మహిళలతో పాటు ఇతర అవసరాల నిమిత్తం రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపిన మహిళలు.ఉచిత ప్రయాణం వల్ల తమకు నెల వారిగా డబ్బులు ఆదా అవుతున్నాయని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న మహిళా ప్రయాణికులు.కొత్తగా నగరంలో పెద్ద మొత్తం లో ఆర్టీసీ



బస్సులు వచ్చాయని ప్రయాణికులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్.
ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
 నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయనీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు వారికి ప్రత్యేక పథకాలు అందిస్తున్నామని తెలిపారుఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని తెలిపారు

# బద్వేల్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ భారత్ నిర్వహించిన అధికారులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



స్వర్ణాంధ్ర, స్వచ్ఛభారత్ లో భాగంగా శనివారం బద్వేలు ఆర్టీసీ బస్టాండులో స్వచ్ఛభారత్ చేపట్టిన ఆర్డీవో చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ వాకమళ్ళ వెంకట నరసింహారెడ్డి, ఆర్టీసీ డిఎం నిరంజన్, అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ ఫారెస్ట్ ఆఫీసర్ తో పాటు పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీసులకు నక్షత్ర హాస్పిటల్ లో ఆరోగ్య భద్రత సేవలు:

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్**



ధ్రువీకరణ పత్రాన్ని నక్షత్ర హాస్పిటల్ యజమాని డాక్టర్ సందీప్ ఐత్వార్ కు అందజేసి సేవల ప్రారంభం.
జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో జిల్లాలో మొట్టమొదటి నక్షత్ర హాస్పిటల్ ఆరోగ్య భద్రత కింద పోలీసులకు సేవలందించనుంది.
ఇన్ పేషంట్ విభాగం నందు ఉచిత వైద్య సేవలను పోలీసులు వారి కుటుంబ సభ్యులు పొందవచ్చును.
న్యూరో సర్జరీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, కిడ్నీ సమస్యలకు, ఇఎన్ టి విభాగాలలో వైద్య సేవలు
హాస్పిటల్ ను పరిశీలించి వైద్య సేవలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ.
పోలీసు సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత కింద వైద్య సేవలకు సుదూర ప్రాంతాలకు వెళ్లవలసిన సందర్భంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో ఆదిలాబాద్ జిల్లా లోనే మొట్ట మొదటిసారిగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని నక్షత్ర హాస్పిటల్ నందు పలు విభాగాలలో ఇన్ పేషెంట్ అయిన వారికి ఉచిత వైద్య సేవలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. శనివారం స్థానిక నక్షత్ర హాస్పిటల్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ హాస్పిటల్ పరిసరాలను మరియు అందించే సేవలు హాస్పిటల్ నందు అందించబడే వైద్య సేవల పద్ధతిని పరిశీలించారు. ఐ సి యు, ఎన్ ఐ సి యు, జనరల్ విభాగం, ల్యాబ్, ఓపి, ఆపరేషన్ థియేటర్ లాంటివి పరిశీలించి సిబ్బందికి నాణ్యమైన సేవలు సకాలం లో అందించాలని సూచించారు. ఆరోగ్య భద్రత కింద పోలీసు సిబ్బందికి న్యూరో సర్జరీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, కిడ్నీ సమస్యలకు, ఇఎన్ టి విభాగాలలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఆస్పత్రి డాక్టర్లు సందీప్ ఐత్వర్ మరియు శిల్ప అకిరా జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం, శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది ఈ అవకాశాన్ని ఆపత్కాల సమయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసు సిబ్బందికి సదూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆరోగ్య భద్రత కింద నక్షత్ర హాస్పిటల్ లో తెలుపబడిన సేవలను ఇన్ పేషెంట్ విభాగం నందు పొందవచ్చునని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సందీప్ ఐత్వర్, శిల్ప ఆకేరా, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ మరియు ప్రైవేటు ఇంజనీర్ నిర్మాణ లోపం వల్ల గోడకూలి గాయాల పాలైన క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందించాలి

**సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలోని కోసిగి రోడ్డు నందు ఎల్లమ్మ బీడు దగ్గర మూడు అంతస్తుల భవన నిర్మాణ దశలో కాంట్రాక్టర్ మరియు ప్రైవేటు ఇంజనీర్ జరిపిన నిర్మాణ రాహిత్య లోపాల వలన గాయాల పాలైన క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందించాలని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. శనివారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ గారికి ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ నిన్నటి రోజున(16.05.2025) శుక్రవారం రాత్రి 8 సమయంలో నిర్మాణం నందు గల మూడంతస్తుల భవనం నుండి ఒక గోడ కూలి పక్కనే ఉన్న పూరి గుడిసె రేకుల ఇళ్ల పై నేలకొరిగిందని అన్నారు. గుడిసెలే ఉన్న 14 మంది పేద ప్రజలు ఉమ్మడి కుటుంబంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు . మూడంతస్తుల భవనంలోని గోడ నేలకొరగడం వలన కురువ శ్రీరాములు గారి కుటుంబం నందు గల ఇద్దరు పిల్లలు పై తీవ్ర గాయాలై వారి పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన ఇద్దరు చిన్నారులు లిఖిత,రుచిత కర్నూలు కేర్ హాస్పిటల్ నందు వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో ఉన్నారని తెలిపారు. కురువ శ్రీరాములు కూడా తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. మిగిలిన కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు వలన ప్రమాదం నుండి బయటపడ్డారని అన్నారు. నిర్మాణ బాధ్యత రహితంగా వ్యవహరించిన ప్రైవేటు ఇంజనీర్ మరియు కాంట్రాక్టర్ పై ఏమ్మిగనూరు మున్సిపాలిటీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఇంజనీర్ వారి లైసెన్సును రద్దు చేయాలని కోరారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన వారి నుండి క్షతగాత్రులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, నేలకొరిగిన పూరిగుడిసెకు మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పూర్తిగా కోలుకునేంతవరకు ప్రవేట్ ఇంజనీర్ మరియు కాంట్రాక్టర్ వారే ఆసుపత్రి ఖర్చులు భరించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా మున్సిపాలిటీ అధికారులు భవన నిర్మాణం చేపడుతున్నటువంటి వారికి పూర్తిగా అవగాహన కల్పించి, నిర్మాణ రహితంగా ఉన్నటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు నాయకులు ఎస్.బాలరాజు,బాబు,పి.వై.ఎల్ నాయకులు ఎస్.మునెప్ప,యూసఫ్,ఏఐకెఎంఎస్ నాయకులు పెద్దారెడ్డి,ఎల్లప్ప,మరియు తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా అన్నదానం

**ఉదయం న్యూస్,తిరుపతి జిల్లా ప్రతినిధి**



శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానం, తిరుపతి సత్యనారాయణపురం జ్యోతుల మహెూత్సవం సందర్భంగా శనివారం మధ్యాహ్నం కీర్తిశేషులు మాలే వెంకటరత్నం జ్ఞాపకార్ధంగా అన్న వితరణ జరిగింది. ఈ కార్యక్రమాన్ని వాళ్ళ కుమారులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు మాలే వెంకటరత్నం భార్య చౌడమ్మ, కుమారులు మాలే ప్రవీణ్ కుమార్, మాలే నాగేంద్ర కుమార్, మాలే యుగంధర్ ,మాలే రాంబాబు ,మాలే హరికృష్ణ ,మాలే మహేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొగట వీర క్షత్రియ తిరుపతి జిల్లా అధ్యక్షులు మందపల్లి బాబు , గుడి కమిటీ సభ్యులు వెంకటకృష్ణ చంగల్ రాయులు సైతం పాల్గొన్నారు.

# శిశు మందిర్‌లో సీబీ ఎస్ఈ అమలు భేష్:

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ ప్రతినిధి ఉదయం న్యూస్**



నూతన భవన నిర్మాణ పనులు పురోగతి అభినందనీయంపూర్వ విద్యార్థులూ దాతలారా శిశుమందిర్ కు సహకరించండి.
కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. కరీంనగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ను సందర్శించిన కేంద్ర మంత్రినూతన భవన నిర్మాణ పనుల పురోగతిపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన బండి సంజయ్.కరీంనగర్ లోని సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడం పట్ల కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మానవీయ విలువలను పెంపొదిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే తాను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నానని చెప్పారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించారు. భవన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకోవడంతోపాటు పనుల పురోగతిపట్ల సంతోషం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ. ఈ స్కూల్ భవిష్యత్ తరాలకు, విద్యా ప్రగతికి నూతన దిశగా మార్గనిర్దేశం చేస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి సిబిఎస్ఇ ప్రారంభించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. శిశుమందిరాలు సమాజ పరిరక్షణలో, మానవీయ విలువల పెంపొందింపులో, దేశ భవిష్యత్ కోసం విలువైన కొత్త తరాన్ని తయారు చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. నేను ఈ స్థాయిలో ఈ దేశానికి సేవ చేసే స్థాయికి చేరుకోవడానికి శిశు మందిర్ విద్యే పునాదిగా నిలిచింది. శిశుమందిర్ లో చదువుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను, అని తెలిపారు.శ్రీ సరస్వతి శిశు మందిర్ నూతన భవన నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. అట్లాగే శిశు మందిర్ పూర్వ విద్యార్థులంతా శిశు మందిర్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. వీరితోపాటు తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందనే విశ్వసించే జాతీయవాదులు, దాతలందరూ సరస్వతి శిశు మందిర్ కు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, అజితేష్ బిల్డర్, ఇంజినీర్ రాఘవ కృష్ణ, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, పాక సత్యనారాయణ, గోనె భూమయ్య, దావులూరి మురళీధర్, గట్టు శ్రీనివాస్, గుగ్గిలపు రమేష్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, సీఏ నిరంజనాచారి, పులాల శ్యామ్, మూల ప్రభాకర్ రెడ్డి ఆచార్యుల బృందం ఈ కార్యక్రమానికి హాజరై విలువైన సూచనలు చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి తెలిపారు.

# ఆటపాటలతో అలరిస్తున్న చిన్నారులు

**కౌతాళం ఉదయం న్యూస్:.**






 మండల కేంద్రం లో గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్లో ఆటపాటలతో చిన్నారులు అలరిస్తూ పుస్తకాలు చదువుతున్నారని గ్రంథాలయ అధికారి మధులిన తెలిపారు.శనివారం వారు మాట్లాడారు. వేసవి సెలవుల్లో చిన్నారులకు గ్రంథాలయాలు, వాటి ప్రాముఖ్యత తెలుపుతూ విద్యార్థుల చేత కథలు చెప్పించడం, పుస్తక పఠనం చేయించడం, విద్యార్థులచే పద్యాలు చెప్పిస్తూ ఆట పాటలతో పాటు క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయంలో ఈ సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ జూన్ 6 వరకు ఉంటుందని, విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. : చిత్రలేఖనం ద్వారా విద్యార్థుల్లో మేధో శక్తి పెరుగుతుందని గ్రంథాలయ అధికారిని మధులీన పేర్కొన్నారు. సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి, విద్య పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆమె తెలి పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు.

## నారా లోకేష్ బాబును కలిసిన వి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి...

**తాడిపత్రి, మే 17, (ఉదయం న్యూస్):**




అనంతపురం జిల్లా గుత్తి పట్టణ సమీపంలో ఉన్న బేతేపల్లి గ్రామం వద్దకు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేరుకోగానే తాడిపత్రి నియోజకవర్గ టిడిపి నాయకుడు వీఆర్ వెంకటేశ్వర్ రెడ్డి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి నారా లోకేష్ బాబుకు తాడిపత్రి నియోజకవర్గ టిడిపి నాయకుడు వీఆర్ వెంకటేశ్వర్ రెడ్డి పూల బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వీఆర్ వెంకటేశ్వర్ రెడ్డి తమ సమస్యలను ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు విన్నవించుకున్నారు. మంత్రి నారా లోకేష్ బాబు సానుకూలంగా స్పందించినట్లు వి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

# కొంచెం ఆగమ్మ తల్లి బిపి ఉంటే హాస్పిటల్ లో చూపించు కో

## అంతే కానీ తోటి ఉద్యోగిని అలా కొట్టావ్ ఏంటమ్మా.?

**అనంతపురం, కళ్యాణదుర్గం, ఉదయం న్యూస్**




అటెండర్ ను చెప్పుతో కొట్టిన కల్యాణదుర్గం ఎక్సైజ్ సీఐ హసీనా బానుతన పేరు చెప్పి డబ్బు వసూలు చేస్తున్నారంటూ అటెండర్ పై ఆగ్రహం.తనకేం తెలియదని చెబుతున్నా వినకుండా చెంప మీద చెప్పుతో కొట్టి దాడి చేసిన సీఐ హసీనా బాను,అనంతపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో రెండ్రోజుల క్రితం జరిగిన ఘటన వీడియో వైరల్ ఈ ఘటన పై మరింత సమాచారం తెలియల్సి ఉంది.

# బేతంచర్ల పట్టణంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బేతంచర్ల పంచాయతీ కార్యాలయాన్ని రహదారులను శు భ్రపరిచారు. ఈ కార్యక్రమాన్ని నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నగర పంచాయతీ కార్యాలయం నుండి, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది వీటితోపాటు పొదుపు సంఘాల మహిళలు మరియు ఆర్పీలు అందరూ కలిసి ర్యాలీగా వెళ్లి పట్టణంలోని ఫిదా వీధులలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ తడి చెత్తను పొడి చెత్తను వేరు చేస్తూ వేరువేరు డబ్బాలలో ఉంచి తమ సిబ్బందికి అందజేయాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. పట్టణంలోని డోన్ సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వం వారు జారీచేసిన స్వచ్ఛంద స్వర్ణాంధ్ర సంబంధించిన ప్రతిజ్ఞను అందరూ చేశారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణలో 138 దేశాలతో పోటీ పడి తెలంగాణ పోలీసు

**ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానాన్ని సాధించడం గర్వకారణంగా ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్ కేటగిరీలో మొదటి బహుమతిని అందుకున్న సందర్భంగా హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ముఖ్యమంత్రి మర్యాద పూర్వకంగా కలిశారు.
దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్‌లో హైదరాబాద్ సీపీ ఈ బహుమతి అందుకున్నాను. ఈ సందర్భంగా కమిషనర్ ముఖ్యమంత్రి అభినందించారు.'



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం





## భూగర్భ విద్యుత్ లైన్లు.. కరెంట్ పోల్స్, టవర్స్ కనిపించొద్దు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. విద్యుత్ టవర్లు, పోల్స్ కనిపించకుండా, హై టెన్షన్ లైన్లు తరలించాలని సూచించారు. రాబోయే మూడేళ్లలో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, నీటిపారుదల, రవాణా అవసరాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌లో స్మార్ట్ పోల్స్, ఔటర్ రింగ్ రోడ్డులో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి చర్యలు చేపట్టాలన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నాలుగో నగరాన్ని అభివృద్ధి చేస్తున్నారు. తాజాగా ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫ్యూచర్ సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్లు బహిరంగంగా కనిపించకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. హై టెన్షన్ లైన్లను కూడా తరలించాలని సూచించారు.

హైదరాబాద్‌లో జరిగిన విద్యుత్ శాఖ సమీక్షలో సీఎం పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో నిర్మించనున్న నీటిపారుదల ప్రాజెక్టులు, రైల్వే లైన్లు, మెట్రో, ఇతర రవాణా వ్యవస్థల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రాబోయే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగనుందని, అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్, ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను అంచనా వేయాలని, భవిష్యత్తులో ఏర్పాటు చేయనున్న డేటా సిటీ, డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు అవసరమైన విద్యుత్‌ను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు.

హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్‌షిప్‌లకు అవసరమైన విద్యుత్‌పై హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్‌స్టేషన్‌లను అప్‌గ్రేడ్ చేయడం, విద్యుత్ లైన్ల ఆధునీకరణపై దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలన్నారు. సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో వీటిని ప్రారంభించాలని సీఎం సూచించారు. 160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్డులో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్‌పాత్‌లు, నాలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు.

గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందని.. ఈ ఏడాది గరిష్టంగా 17,162 మెగావాట్లకు చేరుకుందని అధికారులు సీఎంకు తెలిపారు. 2025–26లో డిమాండ్ 18,138 మెగావాట్లకు, 2034–35 నాటికి 31,808 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.

## క్రెడిట్ కార్డు బిల్లు కోసం వెళితే..

హైదరాబాద్: మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధి జవహర్ నగర్‌లో క్రెడిట్ కార్డు బకాయిల కోసం వెళ్లిన రికవరీ ఏజెంట్‌పై నందివర్ధన్ రావు అనే వ్యక్తి తన పెంపుడు కుక్కను ఉసిగొల్పాడు. కుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన ఏజెంట్ సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



హైదరాబాద్ మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్ నగర్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. క్రెడిట్ కార్డు బిల్లు కోసం వెళ్లిన లోన్ రికవరీ ఏజెంట్‌పై ఒక వ్యక్తి తన పెంపుడు కుక్కను ఉసిగొల్పాడు. దీంతో సదరు ఆ ఏజెంట్ తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడు రక్తమోడుతూ నేరుగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. జవహర్ నగర్‌కు చెందిన నందివర్ధన్ రావు అనే వ్యక్తి ఓ ప్రైవేటు బ్యాంకు నుంచి తీసుకున్న క్రెడిట్ కార్డుకు సంబంధించి దాదాపు రూ. 2 లక్షల బకాయిలు చెల్లించాల్సి ఉంది. చాలా కాలంగా బకాయిలు చెల్లించకపోవడంతో బ్యాంకుకు చెందిన రికవరీ ఏజెంట్ సత్యనారాయణ (38) గురువారం అమీర్‌పేట నుంచి నందివర్ధన్ రావు ఇంటి చిరునామాను వెతుక్కుంటూ వెళ్లాడు.

సత్యనారాయణ ఫస్ట్ ఫ్లోర్‌లో నందివర్ధన్ రావు గురించి ఆరా తీయగా.. వారు పై అంతస్తులో ఉంటారని సమాధానం వచ్చింది. దీంతో సత్యనారాయణ రెండో ఫ్లోర్ వెళ్లాడు. అక్కడ నందివర్ధన్ రావు గురించి అడగ్గా.. ఇంట్లో ఎవరూ లేరని ఓ బాలుడు చెప్పాడు. పలుమార్లు తిరిగినా ఫలితం లేకపోవడంతో విసిగిపోయిన రికవరీ ఏజెంట్.. 'ఇంట్లో ఉంచుకుని అబద్ధాలు ఎందుకు చెబుతున్నారని అసహనం వ్యక్తం చేస్తూ కిందకు దిగి వెళ్ళిపోసాగాడు. అయితే సత్యనారాయణ కిందకు దిగుతున్న సమయంలో నందివర్ధన్ రావు తన పెంపుడు కుక్కను ఒక్కసారిగా అతనిపైకి ఉసిగొల్పాడు. ఊహించని ఈ దాడితో సత్యనారాయణ భయపడ్డాడు. కుక్క తనపై దాడి చేయడానికి ప్రయత్నించడంతో ఆగ్రహానికి గురై నందివర్ధన్ రావుతో గొడవకు దిగాడు.

ఇద్దరి మధ్య మాటమాట పెరిగి అది కాస్తా ఘర్షణకు దారితీసింది. తన యజమానిపై దాడి జరుగుతుండటాన్ని చూసిన పెంపుడు కుక్క.. సత్యనారాయణ కాళ్లను, పిక్కలను కొరికి తీవ్రంగా గాయపరిచింది. కుక్క కాటుతో తీవ్రంగా గాయపడిన సత్యనారాయణ రక్తమోడుతూ అక్కడి నుంచి తప్పించుకొని మధురానగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# 60 ఏళ్లు దాటిన వారికి.. పైసా ఖర్చు లేకుండానే..

హైదరాబాద్: గాంధీ ఆసుపత్రిలో వృద్ధుల కోసం ప్రత్యేకంగా జెరియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేశారు. వృద్ధాప్యంలో వచ్చే ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక చికిత్స అందించడమే ఈ వార్డుల ప్రధాన లక్ష్యం. చాలా మంది వృద్ధులు ప్రైవేట్ ఆసుపత్రులలో అధిక ఖర్చుతో కూడుకున్న చికిత్సలు చేయించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. వారికి ఈ జెరియాట్రిక్ వార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అయితే.. ఈ వార్డుల గురించి ప్రజలకు అవగాహన లేకపోవడం.. ఆసుపత్రి యాజమాన్యం సరైన ప్రచారం చేయకపోవడం వల్ల చాలా మంది వృద్ధులు సాధారణ వార్డుల్లోనే చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో జెరియాట్రిక్ వార్డుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం చాలా అవసరం.

వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కోసం గాంధీ ఆసుపత్రిలో ప్రత్యేకంగా జెరియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేశారు. వృద్ధాప్యంలో వచ్చే ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక చికిత్స అందించడమే ఈ వార్డుల ప్రధాన లక్ష్యం. చాలా మంది వృద్ధులు ప్రైవేట్ ఆసుపత్రులలో అధిక ఖర్చుతో కూడుకున్న చికిత్సలు చేయించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. వారికి ఈ జెరియాట్రిక్ వార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

గాంధీ ఆసుపత్రిలో ఒక 60 ఏళ్ల వృద్ధుడు అనారోగ్యంతో చేరగా.. వైద్యులు అతన్ని జెరియాట్రిక్ వార్డులో చేర్చారు. అక్కడ అతనికి 20 రోజులుగా అన్ని రకాల చికిత్సలు అందుతున్నాయి. అయితే ఆ వార్డులో అతను ఒక్కడే ఉన్నాడు. గాంధీ ఆసుపత్రిలో వృద్ధుల కోసం ప్రత్యేక వార్డులు ఉన్నాయని చాలా మందికి తెలియకపోవడమే దీనికి కారణం.

జెరియాట్రిక్ వార్డులలో వృద్ధులకు శారీరకంగా, మానసికంగా సాంత్వన చేకూరుస్తూ వైద్య సేవలు అందిస్తారు. మహిళలు, పురుషుల కోసం ప్రత్యేకంగా 20 పడకల వార్డులను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో అన్ని వయసుల వారికి చికిత్స



అందిస్తున్నారు. అయితే సాధారణ వార్డుల్లో వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ కష్టమవుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి జెరియాట్రిక్ వార్డులను ప్రారంభించారు.

ఇక్కడ వృద్ధులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు, వారి ఆహారం విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ వార్డులలో వృద్ధుల కోసం ప్రత్యేక వైద్య సదుపాయాలు ఉన్నాయి. ఇక్కడ వృద్ధుల కోసం యోగా, ధ్యానం వంటివి కూడా ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వం ఈ సేవలను మరింత మంది వృద్ధులకు చేరేలా చర్యలు తీసుకోవాలి.

ప్రస్తుతం పురుషుల వార్డులో ఒకరు చికిత్స పొందుతుండగా, మహిళల వార్డు మొత్తం ఖాళీగా ఉంది. జెరియాట్రిక్ వార్డుల గురించి ప్రజలకు అవగాహన లేకపోవడం.. ఆసుపత్రి యాజమాన్యం సరైన ప్రచారం చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొంది. సాధారణ వార్డుల వద్ద వృద్ధులు గంటల తరబడి ఓపీ సేవల కోసం వేచి ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో జెరియాట్రిక్ విభాగంలో పనిచేసేందుకు ప్రొఫెసర్, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో పాటు సీనియర్, జూనియర్ వైద్యులు, 30 మంది స్టాఫ్ నర్సులు, ఫిజియోథెరపిస్టులను నియమించే ప్రక్రియను ఆసుపత్రి యాజమాన్యం చేపట్టింది.

# స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి






**అక్టోబర్ 2 నాటికి చెత్త లేని పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్**

**స్వచ్ఛ ఆంధ్ర తోనే నిజమైన స్వర్ణ ఆంధ్ర సాధ్యం**

**సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం**

**హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తాం**

**రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అంతం చేశాం...**

**భవిష్యత్తులోనూ ఫ్యాక్షన్ తలెత్తనివ్వం**

**ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

కర్నూలు జిల్లా,

పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎంసీ.క్యాంపు రైతుబజార్ సందర్శన అనంతరం రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాటామంతీపాణ్యం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 50 కోట్లు విడుదల రూ. 50 లక్షలతో ఉద్యానవన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన పాణ్యం, మే 17బీ స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తెలుగుదేశం హయాంలో రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో పెకలించివేశామని, భవిష్యత్తులోనూ సీమ గడ్డపై ఫ్యాక్షన్ మాట వినబడనివ్వమని స్పష్టం చేశారు. సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తామని అన్నారు. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు సీ క్యాంప్ రైతుబజార్ ను పరిశీలించి అక్కడ రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. స్వచ్ఛాంధ్ర సాధనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలినేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహించాలి. దుమ్ము దులిపి స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. ఆధునిక ప్రపంచంలో చాలామంది అనారోగ్యం పాలవుతున్నారు. ప్రతిరోజూ అందరూ యోగా చేయాలి. వచ్చే నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ విశాఖ వస్తున్నారు. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకూ యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తాం. వ్యర్థాల రీ సైక్లింగ్ పై బుద్ధుడి కథను వినిపించిన సీఎం చంద్రబాబువ్యర్థాల రీ సైక్లింగ్ పై బుద్ధిడి కథ మనకు కనువిప్పు కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. బుద్ధుడు, శిష్యుడు మధ్య జరిగిన సంభాషణను ముఖ్యమంత్రి చదివి వినిపించారు. ఓరోజు బుద్ధుని దగ్గరకు వచ్చిన ఓ శిష్యుడు... మీరు ప్రపంచంలోని అందరి గురించి ఆలోచిస్తున్నారు. మీ సొంత శిష్యుల సంక్షేమం మీద కూడా కొంచెం దృష్టిపెడితే బాగుంటుంది కదా?" అన్నాడు. అందుకు ఏం కావాలో కోరుకోమని బుద్ధుడు చెప్పగా... తన బట్టలు పూర్తిగా చిరిగిపోయాయని, కొత్త బట్టలు కావాలని కోరాడు. బుద్ధుడు ఇచ్చిన కొత్త వస్త్రాలను తీసుకుని శిష్యుడు ఇంటికి వెళ్లిపోయాడు . కొద్ది రోజుల తర్వాత... బుద్ధుడుకి తన శిష్యుడికి ఇచ్చిన వస్త్రం గుర్తొచ్చి తానిచ్చిన కొత్త బట్టలు గురించి అడిగాడు. పాత వస్త్రం ఏం చేశావని బుద్ధుడు అడగ్గా అది నా పడక బొంతలో పరుపుగా వాడుతున్నానని శిష్యుడు చెప్పాడు. ఆ పాత పరుపును ఏం చేశావని అడగ్గా ...ఆ పాత బొంతను కిటికీ తెరగా వాడుతున్నా అన్నాడు. మరి పాత తెరను ఏం చేశావనగా....వంటగదిలో వేడి పాత్రలు దించేందుకు మసిగుడ్డగా ఉపయోగిస్తున్నా అని చెప్పాడు. వస్తువులను ఎలా వాడుకోవాలో తెలిసిన శిష్యుణ్ణి మనస్ఫూర్తిగా బుద్ధుడు అభినందించాడు. ఈ ప్రపంచంలో దేన్నీ వృధా చేయకుండా ప్రతి దాన్ని రీ సైకిల్ చేయడం ద్వారా ఉపయోగించుకోవచ్చని చెప్పేందుకే ఈ కథను చెప్పానని సీఎం చంద్రబాబు అన్నారు.

### పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నాం. గత ప్రభుత్వం పట్టణాల్లోనే 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసి పోయింది. అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేయమని మంత్రి నారాయణకు చెప్పాను. ఇప్పటి వరకూ 55 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగించారు. రోడ్డుపై చిన్న కాగితం ముక్క కూడా వేయకుండా బాధ్యతగా వ్యవహరించే దేశం జపాన్ . మనమూ దీన్ని అలవాటు చేసుకోవాలి. చెత్త నుంచి ఎనర్జీ తీసే ప్రాజెక్టులు ప్రస్తుతం రెండు పనిచేస్తున్నాయి. భవిష్యత్ లో రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, కడపలో అందుబాటులోకి వస్తాయి. వీటి వల్ల 90 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉండే చెత్త ఎనర్జీగా తయారవుతుంది. నేను తెచ్చిన డ్వాక్రా సంఘాలు బాగా పనిచేస్తున్నాయి. ఓర్వకల్లు డ్వాక్రా సంఘాలు కోవా బాగా తయారుచేస్తున్నారు. కోటిమందికి పైగా ఉన్న డ్వాక్రా మహిళలు గ్రామాల్లో ప్రజా చైతన్యం తేవాలి. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుంచి కంపోస్ట్ తయారీకి కేంద్రాలు ఏర్పాటు చేశాం. చెత్తను సేకరించి దాన్ని కంపోస్ట్ గా తయారుచేసి రైతులకు ఎరువుగా ఇవ్వాల్సిన బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పగిస్తున్నాం. పొడి చెత్తను పరిశ్రమలకు పంపి రీ సైక్లింగ్ చేయిస్తాం. పల్లె పుష్కరిణి అనే కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చెరువులు శుభ్రం చేయబోతున్నాం. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్స్ వేస్తాము. 123 మున్సిపాలిటీ మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్లు పెట్టాం. అనంతపురం, సత్యసాయి జిల్లాలు ఓడీఎఫ్ ప్లస్ గా నిలిచాయి. 15, 995 గ్రామాలను ఓడీఎఫ్ ప్లస్ గా చేయాలని నిర్ణయించాం. 2026 మార్చి నాటికి వందశాతం ఓడీఎఫ్ ప్లస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

### మరిన్ని రైతు బజార్లు అందుబాటులోకి తెస్తాం

రైతులకు గిట్టుబాటు ధర రావాలి, వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు అందాలనే లక్ష్యంతో 1998లో నేను రైతు బజార్ లు ప్రారంభించాను. పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ బస్సులు ప్రారంభించాం. బస్సు వెనుక సీట్లు ఖాళీ చేయించి అందులో కూరగాయలు వేసి రైతు బజార్లకు రైతులు తరలించేలా ఏర్పాట్లు చేశాం. దీనివల్ల దళారీ బెడద తగ్గించాం. రూ.6 కోట్లు కేటాయించి కర్నూలులోని రైతుబజార్ ని ఆధునికీకరిస్తాం. ప్రస్తుతమున్న 125 రైతు బజార్ల సంఖ్యను పెంచుతాం. ఒకప్పుడు మొబైల్ రైతు బజార్లు కూడా విజయవంతంగా నడిపించాం.



### రాయలసీమలో కరువు మాట వినబడదు

నేను సీమ బిడ్డను సీమ అభివృద్ధి నా బాధ్యత. ఒకప్పుడు రాయలసీమ అంటే కరువు, ఫ్యాక్షన్ అనేవారు. నేను వచ్చాక సీమలో ఫ్యాక్షనిజం మాటే వినబడకుండా చేశాను. కరువు రక్కసి నుంచి సీమ ప్రజలను కాపాడాము. సీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేస్తాం. ప్రస్తుతం సీమలో 18 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ ఉంది. రాబోయే ఐదేళ్లలో 36 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ పెడతాం. 16 లక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ వారు పట్టించుకోలేదు. మైక్రో ఇరిగేషన్ కింద ప్రతి రైతుకు 10 ఎకరాల వరకూ 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. సీమ నాలుగు జిల్లాలకూ నాలుగు ఎయిర్ పోర్టులు (తిరుపతి, కడప, పుట్టపర్తి, ఓర్వకల్లు) ఉన్నాయి. టీడీపీ చొరవతో ఈ జిల్లాలకు జాతీయ రహదారులు అనుసంధానమయ్యాయి. రాబోయే రోజుల్లో సీమ గ్రీన్ ఎనర్జీకి హబ్ గా తయారవుతుంది. సోలార్ ఇక్కడి నుంచే ఉత్పత్తవుతుంది. విండ్ ఎనర్జీ ఇక్కడి నుంచే వస్తుంది. దేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి సీమ కేంద్రంగా పనిచేస్తుంది. ఓర్వకల్లు, కొప్పర్తి లో రూ. 5 వేల కోట్ల ఖర్చుతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తుంది. పోలవరం–బనకచర్ల పూర్తయితే రాయలసీమకు గేమ్ చేంజర్ అవుతుంది. లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకు అనేక పరిశ్రమలు తెస్తున్నాం.

### ఓవైపు సంక్షేమం -మరోవైపు పెట్టుబడులు

ఎన్డీఏ ప్రజా ప్రభుత్వం. అర్హులకు సంక్షేమం అందిస్తూనే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తెస్తున్నాము. ఇప్పటికే 76 ప్రాజెక్టులు తెచ్చాం. రూ.4.96 లక్షల పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా రాష్ట్రంలో 4.51 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాము. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 4 వేలు మొదలు రూ. 15 వేల వరకూ పింఛను అందిస్తున్నాము. అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాము. దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాము. స్కూళ్లు తెరిచేలోగా డీఎస్సీ ద్వారా టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం కింద రూ. 15 వేలు జమ చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తాం. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. సోలార్ వెలుగులు తెస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇంటిపై కరెంటు తయారీ సౌకర్యం కల్పిస్తాం. అందరం కలిసి పేదలకు అండగా ఉందాం. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా రూపుదిద్దుకుందాం. అవసరమైన సంక్షేమ పథకాలన్నీ అందజేస్తాం. ఆదాయాన్ని పెంచే మార్గం చూపిస్తాం. పేదల జీవితాల్లో వెలుగు తేవడానికి పని చేస్తా. నేను పడే కష్టం నా కోసం, ధనవంతుల కోసం కాదు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే నిర్భాగ్యులు తృప్తిగా ఉండాలని ఆలోచిస్తున్నాను. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన పారిశ్రామిక వేత్తలను అభినందిస్తున్నాను.

# ఉచిత గ్యాస్ డబ్బులు రాలేదా.. సింపుల్‌గా ఇలా చేస్తే చాలు..

**ఆంధ్రప్రదేశ్:** ప్రభుత్వం దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్ రాయితీ డబ్బులు విడుదల చేస్తోంది. అయితే, కొందరికి డబ్బులు అందడంలో ఆలస్యం అవుతోంది. సాంకేతిక సమస్యలు, ఈకేవైసీ పూర్తి చేయకపోవడం, ఆధార్ లింక్ లేకపోవడం కారణమని అధికారులు చెబుతున్నారు. త్వరలోనే డబ్బులు జమ చేస్తామని, లబ్ధిదారులు కంగారు పడొద్దని అంటున్నారు. అంతేకాదు, ఏడాదికి సరిపడా డబ్బులు ఒకేసారి చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీపం 2 పథకం కింద ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను అందజేస్తోంది. ఇప్పటికే మొదటి సిలిండర్‌కు సంబంధించిన రాయితీ డబ్బుల్ని లబ్ధిదారుల అకౌంట్‌లలో జమ చేయగా.. రెండో సిలిండర్ డబ్బుల్ని కూడా విడుదల చేస్తున్నారు. అయితే చాలా మందికి రెండో విడత గ్యాస్ రాయితీ డబ్బులు రాలేదని ఫిర్యాదు చేస్తున్నారు. మొదటి విడతలో డబ్బులు త్వరగా వచ్చాయి.. కానీ రెండో విడతలో ఆలస్యం అవుతోందంటున్నారు. సాంకేతిక సమస్యల వల్ల నిధులు విడుదల చేయడంలో ఆలస్యమైందని..



త్వరలోనే డబ్బులు బ్యాంకు అకౌంట్‌లలో జమ చేస్తారని అధికారులు తెలిపారు. మొదటి విడతలో డబ్బులు పొందిన వారందరికీ రెండో విడతలో కూడా వస్తాయని.. ఎవరూ కంగారు పడొద్దని అధికారులు సూచిస్తున్నారు.

ఈ మేరకు దీపం పథకం గ్యాస్ సిలిండర్ల రాయితీకి సంబంధించి కొంతమంది రేషన్ కార్డు వివరాలు ఆన్‌లైన్‌లో చెక్ చేయగా.. వారికి వెయ్యి చదరపు అడుగుల కంటే ఎక్కువ స్థలం ఉన్న ఇల్లు ఉండడం వల్ల.. అలాగే 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ బిల్లు రావడం వల్ల రాయితీకి అనర్హులైనట్లు తేలిందట. మరికొందరు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయకపోవడం వల్ల డబ్బులు జమ కాలేదంటున్నారు. ఈ మేరకు ఈకేవైసీ పూర్తి చేసేందుకు గ్యాస్ డీలర్‌ను సంప్రదించాలని సూచిస్తున్నారు అధికారులు. సాంకేతిక ఇబ్బందులతోనే నిధుల విడుదలలో కాస్త ఆలస్యమైందని.. వారం రోజుల వ్యవధిలోనే బ్యాంకు ఖాతాలకు నిధులు జమ అవుతాయంటున్నారు. ఈకేవైసీతో పాటుగా బ్యాంకు అకౌంట్‌లకు ఆధార్ లింక్ కాకపోవడంతో కొందరికి గతంలో డబ్బులు జమకాలేదు.. దీనిని కూడా చెక్ చేసుకోవాలని సూచిస్తున్నారు.. వీటన్నిటిని సరిచేసుకుంటే బ్యాంక్ అకౌంట్‌లలో డబ్బులు జమ అవుతాయంటున్నారు.

మరోవైపు ఏపీ ప్రభుత్వం దీపం పథకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ దీపం పథకం కింద డబ్బుల చెల్లింపు చేయాలని.. లబ్ధిదారుల ఖాతాల్లో సిలిండర్ బుకింగ్ కంటే ముందే నగదు చెల్లించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. 'ఏడాదిలో 3 సిలిండర్ల నగదును ఒకేసారి చెల్లించాలని.. లబ్ధిదారులు సిలిండర్ ఎప్పుడు బుక్ చేసుకున్నా సరే సిలిండర్ తీసుకోకపోయినా 3 సిలిండర్ల నగదు ఒకేసారి వారి ఖాతాల్లో జమ చేయాలని' నిర్ణయించారు. మరోవైపు ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాదికి సరిపడా సంక్షేమ క్యాలెండర్ విడుదలకు నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది జూన్ 12న ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు ఫించన్లు కూడా అందించనున్నారు. జూన్ 12న ఎన్నికల హామీలైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు ప్రారంభించాలని నిర్ణయించారు. అంతేకాదు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రెండు నెలల్లో ప్రారంభిస్తామంటున్నారు.

## క్యూలైన్ నుంచి వెనక్కు వచ్చేసిన 35మంది భక్తులు!



**తిరుమల:** శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఊహించని షాక్ తగిలింది. బెంగళూరుకు చెందిన వర్షా ట్రావెల్స్ ద్వారా వచ్చిన 35 మంది భక్తులకు నకిలీ టికెట్లు ఇచ్చి మోసం చేశారు. ఒక్కొక్కరి నుంచి రూ.3,350 వసూలు చేశారు. క్యూలైన్‌లో టికెట్లు తనిఖీ చేయగా అసలు విషయం బయటపడింది. టీటీడీ ఈ ఘటనపై విచారణ చేస్తోంది.. భక్తులు దళారులు, ప్రైవేట్ వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని టీటీడీ సూచిస్తోంది.

భక్తుల కోసం టీటీడీ సిఫార్సు లేఖలతో వీఐపీ బ్రేక్ దర్శనం, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి ట్రస్ట్ కోటా దర్శనం, ఆర్జిత సేవలు, సర్వ దర్శనం వంటి అవకాశాన్ని కల్పిస్తోంది. తిరుమల శ్రీవారి దర్శన టికెట్లను ఆన్‌లైన్ ద్వారా.. తిరుపతి, తిరుమలలోని కౌంటర్లలో.. సిఫార్సు లేఖల ద్వారా మాత్రమే తీసుకోవాలని టీటీడీ పదే, పదే చెబుతోంది. దళారుల్ని నమ్మి మోసపోవద్దని ఎన్నో సందర్భాల్లో అప్రమత్తం చేసింది. అయినా సరే ఇప్పటికీ కొందరు భక్తులు తీరు మార్చుకోవడం లేదు. దళారుల్ని, ట్రావెల్స్ ఏజెంట్లను నమ్మి మోసపోతున్నారు. తాజాగా బెంగళూరుకు చెందిన భక్తులు మోసపోయారు.. శ్రీవారి దర్శనం కోసం వచ్చినవారికి ఊహించని పరిస్థితి ఎదురైంది. తిరుమల శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్‌లోకి వెళ్లిన తర్వాత ఆ దర్శన టికెట్లు చూసి టీటీడీ సిబ్బంది చెప్పే వరకు విషయం తెలియలేదు.



కొందరు భక్తులు తిరుమల శ్రీవారి దర్శనం కోసం బెంగళూరుకు చెందిన వర్షా ట్రావెల్స్‌ను సంప్రదించారు. స్వామివారి దర్శనానికి తీసుకెళ్తామని నమ్మించి.. ఒక్కొక్క భక్తుడి నుంచి 3,350 రూ నగదు వసూలు చేశారు. బెంగళూరు నుంచి తిరుపతికి రవాణా ఖర్చుతో పాటు దర్శనం కల్పిస్తామని చెప్పారు. మొత్తం 35మంది దర్శనం కోసం వచ్చారు.. కొండపైకి వచ్చి తలనీలాలు సమర్పించి స్వామివారిని దర్శించుకోవడానికి క్యూలైన్‌లోకి వెళ్లారు. అక్కడ టీటీడీ సిబ్బంది ఆ టికెట్లను పరిశీలించి.. నకిలీవని, దర్శనానికి అనుమతించేది లేదని చెప్పారు. దీంతో భక్తుల అవాక్క య్యారు.. నకిలీ టికెట్లు ఇచ్చి ట్రావెల్స్ సంస్థ మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

భక్తులు చేసేదే ఏమీలేక వారంత ఉసూరుమంటూ క్యూ లైన్ నుంచి బయటకు వచ్చి మీడియా ప్రతినిధులకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. తిరుమల శ్రీవారి దర్శనం పేరుతో తమను మోసం చేసిన వర్షా ట్రావెల్స్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతు న్నారు. తిరుమల కొండను టార్గెట్ చేసుకొని కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ఇలా మోసం చేస్తున్నాయంటున్నారు. ఈ మోసంపై భక్తుల నుంచి టీటీడీ విజిలెన్స్ సిబ్బంది ట్రావెల్స్‌కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. అలాగే తిరుమల దర్శనాల విషయంలో దళారులు, ప్రైవేట్ ట్రావెల్స్ ఏజెంట్లు, ప్రైవేట్ వ్యక్తుల్ని నమ్మి మోసపోవద్దని టీటీడీ కోరింది.. దళారుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఇటీవల కూడా కొందరు భక్తులు ఇలాగే మోసపోయారు.. అందుకే భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# ఎట్టకేలకు ప్రధాని మోదీతో అపాయింట్‌మెంట్ ఫిక్స్..

**గతంలో ప్రధాని మోదీ ఏపీకి వచ్చినపుడు.. తనను ఢిల్లీకి వచ్చి కలవాలని నారా లోకేష్‌కు సూచించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రధాని అపాయింట్‌మెంట్ కోసం గత కొన్ని రోజులుగా నారా లోకేష్ ఎదురుచూస్తుండగా.. ఇప్పటికి వచ్చినట్లు సమాచారం. అయితే ప్రధాని మోదీతో నారా లోకేష్ భేటీలో కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.**

**ఆంధ్రప్రదేశ్:** ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఢిల్లీకి వెళ్లనున్నారు. ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ లభించడంతో.. ఆయనతో సమావేశం అయ్యేందుకు నారా లోకేష్ ఢిల్లీకి బయల్దేరనున్నారు. శనివారం సాయంత్రం ప్రధాని మోదీతో నారా లోకేష్ భేటీ కానుండగా.. రేపు హైదరాబాద్‌కు వెళ్లి అక్కడి నుంచి ఢిల్లీకి బయల్దేరనున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రధాని మోదీతో నారా లోకేష్ ఏం చర్చించనున్నారు అనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తిని కలిగిస్తోంది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు ఎట్టకేలకు అవకాశం వచ్చింది. ప్రధానితో భేటీకి అపాయింట్‌మెంట్ ఫిక్స్ అయినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. శనివారం ఢిల్లీకి వెళ్లనున్న నారా లోకేష్.. ప్రధాని మోదీతో సాయంత్రం సమావేశం కానున్నారు. ఇందుకోసం రేపు హైదరాబాద్‌కు చేరుకుని.. అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లనున్నారు. అయితే గతంలో ప్రధాని మోదీ ఏపీకి వచ్చినపుడు.. తనను ఢిల్లీకి వచ్చి కలవాలని నారా లోకేష్‌కు సూచించినట్లు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలోనే ప్రధాని అపాయింట్‌మెంట్ కోసం గత కొన్ని రోజులుగా నారా లోకేష్ ఎదురుచూస్తుండగా.. ఇప్పటికి వచ్చినట్లు సమాచారం. అయితే ప్రధాని మోదీతో నారా లోకేష్ భేటీలో కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఏపీలో రెండు సార్లు పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాలకు సంబంధించిన పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈనెల 2వ తేదీన ప్రధాని మోదీ.. ఏపీకి వచ్చారు. అమరావతిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయగా.. ప్రధాని మోదీ ప్రసంగించారు.



అంతకుముందు ఈ ఏడాది మొదట్లో కూడా ప్రధాని మోదీ.. ఏపీలో పర్యటించారు. మూడోసారి ప్రధానమంత్రి పదవిని చేపట్టిన తర్వాత.. ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత తొలిసారి నరేంద్ర మోదీ జనవరి 8వ తేదీన విశాఖలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు వర్చువల్‌గా చేశారు. రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులతోపాటు విశాఖ రైల్వేజోన్ ప్రధాన కేంద్రానికి పునాది రాయి వేశారు. అయితే ఈ రెండు పర్యటనల కోసం ఆంధ్రప్రదేశ్‌కు విచ్చేసిన సమయంలో ఢిల్లీకి వచ్చి తనను కలవాల్సిందిగా ప్రధాని మోదీ నారా లోకేష్‌ను ఆహ్వానించినట్లు సమాచారం.

# రూపాయి కట్టక్కర్లేదు, ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగక్కర్లేదు

**ఆంధ్రప్రదేశ్:** పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. ఇకపై 60 గజాలలో ఇల్లు కట్టుకునే వారికి మున్సిపల్ అనుమతులు అవసరం లేదు! రూపాయి ఫీజుతో ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకుని, స్వీయ ధ్రువీకరణతో ఇంటి నిర్మాణం చేసుకోవచ్చు. ఈ కొత్త విధానం పేదలకు ఊరటనిస్తుందా? ఎవరికి ఈ వెసులుబాటు వర్తించదు?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదవాడి సొంతింటి కలను నిజం చేసే పనిలో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదవారికి ఇంటి పట్టాతో పాటుగా నిర్మాణానికి ఆర్థిక సాయం కూడా అందిస్తోంది. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు పట్టాలను ఇస్తోంది. అయితే పేదవారి కోసం ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సొంత ఇంటిని నిర్మించుకునే పేదలకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది.. ఇంటి ప్లాన్ మంజూరును సులభతరం చేస్తూ నోటిఫికే షన్ జారీ చేసింది. ఈ మేరకు 60 చదదరపు గజాలు (50 చదరపు మీటర్లు) స్థలంలో ఇల్లు నిర్మించుకునే వారికి ఇక నుంచి మున్సిపాలిటీ అనుమతి అవసరం లేదని తెలిపింది. ఏపీ ప్రభుత్వం గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణాలకు అవకాశం కల్పించింది. దీనికి సంబంధించి ఎంఏయూడీ



(మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్) నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు ఇంటికి సంబంధించి దరఖాస్తుదారుడు ఆన్‌లైన్‌లో కేవలం రూపాయి టోకెన్ ఫీజు చెల్లించి.. రిజిస్టర్ చేసుకుని స్వీయ ధ్రువీకరణ ద్వారా ఇంటి నిర్మాణం కోసం అనుమతి పొందే అవకాశాన్ని కల్పించింది ప్రభుత్వం. అయితే ఈ నిబంధన ప్రభుత్వ భూములు, నిషేధిత, వివాదాస్పద భూములలో చెల్లదని ఉత్తర్వులలో ప్రభుత్వం పేర్కొంది. ఈ నిర్ణయంతో పేదలకు ఎంతో మేలు కలుగుతుంది అంటున్నారు. పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందరికి ఇళ్లు పేరుతో కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామంలో 3 సెంట్లు, పట్టణంలో 2 సెంట్ల స్థలాన్ని పేదలకు కేటాయిస్తారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకుని, సిబ్బంది వాటిని పరిశీలిస్తారు. అర్హులైన వారిని గుర్తించి, ఇంటి నిర్మాణం కోసం గృహ నిర్మాణ సంస్థ ద్వారా సహాయం అందిస్తారు. గ్రామ, వార్డు సచివాల యాల్లో దరఖాస్తులు తీసుకోవడం మొదలైంది. మీరు అక్కడకు వెళ్లి వివరాలు ఇస్తే, అవి వీఆర్వో లాగిన్‌కు చేరుతాయి. రెవెన్యూ అధికారులు మీ పత్రాలను చూసి, స్థలం మంజూరు చేయడానికి సిఫారసు చేస్తారు. దీంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కింద ఆర్థిక సహాయం పొందే అవకాశం కూడా ఉంటుంది. ఇంటి స్థలం పొందాలంటే కొన్ని అర్హతలు ఉండాలి. దారిద్ర్యరేఖకు దిగువన ఉండి, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి. రాష్ట్రంలో ఎక్కడా సొంత ఇల్లు లేదా స్థలం ఉండకూడదు. గతంలో కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇల్లు పొంది ఉండకూడదు. మీకు 5 ఎకరాల మెట్ట భూమి లేదా 2.5 ఎకరాల మాగాణి భూమికి మించి ఉండకూడదు. స్థలం మంజూరైన రెండేళ్లలో ఇల్లు కట్టుకోవాలి. ఈ అర్హతలు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు.

# శ్రీవారికి ఐపీఎల్ టీమ్ యజమాని భారీ విరాళం..

**తిరుమల:** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్పీజీఎస్ గ్రూప్ అధినేత సంజీవ్ గోయెంకా తిరుమల శ్రీవారికి భారీ విరాళం అందజేశారు. ఆయన కుటుంబసమేతంగా విచ్చేసి వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఏడు కోట్ల రూపాయల విలువైన కటి హస్తం, వరద హస్తాలను శ్రీవారికి కానుకగా సమర్పించారు. టీటీడీ అధికారులు ఆయనకు శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదం అందజేశారు. స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని గోయెంకా తెలిపారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. ఆ కలియుగ ప్రత్యక్ష దైవాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుం టారు. ఆ వెంకన్నకు వారి స్థోమతకు తగిన విధంగా కానుకల్ని, విరాళాలను అందజేస్తుంటారు. శ్రీవారికి సినీ, వ్యాపార, రాజకీయ ప్రముఖులు భారీగా విరాళాలను, కానుకల్ని అందజేస్తుంటారు. తాజాగా అధినేత, ఐపీఎల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ యజమాని సంజీవ్ సంజీవ్ గోయెంకా తిరుమల శ్రీవారి ఖరీదైన కానుల్ని అందజేశారు. శుక్రవారం ఆయన వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో తిరుమల శ్రీవారిని కుటుంబసమేతంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



సంజీవ్ సంజీవ్ గోయెంకా తిరుమల శ్రీవారికి భారీ కానుల్ని అందజేశారు.. స్వామివారికి ఐదు కేజీల బంగారంతో కటి హస్తం (నడుము భాగం అలంకరించే ఆభరణం) , వరద హస్తాలు (దయచూపే భుజానికి సంబంధించిన ఆభరణం) అందజేశారు. వీటి విలువ రూ.ఏడు కోట్ల ఉంటుందని చెబుతున్నారు. టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరికి ఆభరణాలను అందజేశారు.. ఇవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం వేదపండితులు సంజీవ్ సంజీవ్ గోయెంకాకు ఆశీర్వచనాలు అందజేయగా.. టీటీడీ అధికారులు శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని.. స్వామివారికి ఆభరణాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. తిరుమల శ్రీవారి దివ్యదర్శనం కలగడం, స్వయంగా ఆయనకు సేవ చేయడం అనేది తన జీవితంలో ఎంతో గొప్ప సందర్భం అన్నారు. సంజీవ్ గోయెంకా ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ యజమాని.. ప్రముఖ వ్యాపారవేత్త.. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వ్యాపారాలు ఉన్నాయి. ఈ మేరకు తిరుమల శ్రీవారిని దర్శించుకుని.. స్వామికి ఆభరణాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

'అమెరికాలోని బోస్టన్‌కు చెందిన ప్రవాసాంధ్రుడు శ్రీ ఆనంద్ మోహన్ భాగవతుల గురువారం టిటిడిలోని వివిధ ట్రస్టులకు రూ.1.40 కోట్లకు పైగా విరాళాన్ని అందించారు. తిరుమలలోని టీటీడీ ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో టిటిడి ఛైర్మన్ శ్రీ బీ ఆర్ నాయుడుకు విరాళాలకు సంబంధించిన డిడిలను దాత అందజేశారు' అని టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు, రూ.1,00,01,116., ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్‌కు, రూ. 10,01,116, ఎస్వీ విద్యా దాన ట్రస్ట్‌కు రూ.10,01,116, ఎస్వీ వేద పరిరక్షణ ట్రస్ట్‌కు, రూ. 10,01,116, ఎస్వీ సర్వశ్రేయస్ ట్రస్ట్‌కు రూ.10,01,116. టీటీడీలోని వివిధ ట్రస్ట్‌లకు విరాళాలు అందించిన దాతను టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు అభినందించారు' అని టీటీడీ తెలిపింది.

## వారందరికీ ధన్యవాదాలు చెప్పిన పవన్ కళ్యాణ్



**ఆంధ్రప్రదేశ్:** ప్రస్తుతం భారత్, పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల వేళ.. దేశంలోని అన్ని పార్టీలు, వర్గాలు కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు.. అంతా సపోర్ట్ చేశారు. కేంద్రం తీసుకునే ఏ నిర్ణయానికైనా తమ మద్దతు ఉంటుందని ముక్తకంఠంతో ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో బీజేపీ.. దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు చేపట్టింది. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ కూడా జైహింద్ ర్యాలీ నిర్వహించింది. మరోవైపు.. పాక్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టడమే కాకుండా.. పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన సాయుధ బలగాలకు మద్దతుగా సామాన్య ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే జనసేన పార్టీ కూడా ఏపీలోని పలు ఆలయాలు, చర్చిలు, మసీదుల్లో సర్వ మత ప్రార్థనలు నిర్వహించింది. ఈ నేపథ్యంలోనే జనసేన చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ఎక్స్‌లో ఒక వీడియోను షేర్ చేసి.. దాని ఎమోషనల్ క్యాప్షన్ ఉంచారు.

ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో.. జాతీయ భద్రత కోసం జనసేన పార్టీ సర్వమత ప్రార్థనలు నిర్వహించినట్లు జనసేనాని వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం తెలిపిందని పవన్ కళ్యాణ్ వివరించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారత్‌కు, రక్షణ బలగాల రక్షణ కోసం తమిళనాడులోని 6 సుబ్రమణ్య స్వామి ఆలయాలు.. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రమణ్య స్వామి ఆలయాలు.. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయం.. అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయం సహా ఇతర ఆలయాలు.. అదే సమయంలో మసీదులు, చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు.

ఇక ఈ సర్వమత ప్రార్థనల్లో ఏపీ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్.. మంత్రి కందుల దుర్గేష్.. ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్.. ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పత్సమట్ల ధర్మరాజు, పంతం నానాజీ, సుందరపు విజయ్ కుమార్, బొలిశెట్టి శ్రీనివాస్, అరవ శ్రీధర్, బత్తుల బలరామకృష్ణ, మండలి బుద్ధప్రసాద్, నిమ్మక జయకృష్ణ, ఏహెచ్‌యూడీఏ ఛైర్మన్ టీసీ వరుణ్, కేయూడీఏ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం ఇంఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ సహా పలువురు జనసేన నేతలు పాల్గొన్నట్లు వివరించారు.

## పెళ్లి పీటలపై కొత్త జంట ఐడియా సూపర్..

**విజయనగరం:** జిల్లాకు చెందిన శ్రీనివాసనాయుడు, ప్రియాంక అనే జంట తమ వివాహ వేడుకలో ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. పెళ్లికి ముందు, వారు అవయవదానం చేయడం ద్వారా మరణానంతరం ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపాలని సంకల్పించారు. వారి కుటుంబ సభ్యులు కూడా ఈ నిర్ణయానికి మద్దతు తెలిపారు, దాదాపు 60 మంది అవయవదానానికి హామీ పత్రాలు అందజేశారు. ఈ ఆదర్శ దంపతులను స్థానికులు ప్రశంసిస్తున్నారు. ఆకాశమంత పందిరి.. భూదేవి అంతపీట వేసి అంగరంగ వైభోగంగా పెళ్లి చేయాలని అంటుంటారు. అవును ట్రెండ్ మారిపోయింది.. వివాహ వేడుకలు కూడా చాలా కాస్ట్లీ అయ్యాయి. ఒకర్ని మించి మరొకరు పోటీపడి పెళ్లి వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నారు. పెళ్లి కార్డు నుంచి భోజనాల వరకు.. అతిథి మర్యాదల నుంచి రిటర్న్ గిఫ్ట్‌ల వరకు కాస్త



వినూత్నంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే చరిత్రలో నిలిచిపోయేలా పెళ్లికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కానీ ఈ జంట మాత్రం అందుకు భిన్నంగా ఆలోచించారు.. తమ పెళ్లి సందర్భంగా సమాజానికి, ప్రజలకు ఉపయోగపడేలా ఏదైనా మంచి చేద్దామని భావించారు. వెంటనే వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చారు.. ఆ జంట మాత్రమే కాదు బంధువులకు కూడా తమ ఆలోచన చెప్పి ఒప్పించి.. గొప్ప నిర్ణయం తీసుకున్నారు.. ప్రశంసలు అందుకుంటున్నారు. వధూవరులు, బంధువులు తీసుకున్న నిర్ణయం పలువురికి ఆదర్శంగా మారింది.

విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం పత్తికాయవలసకు చెందిన బాలి శ్రీనివాసనాయుడికి.. లావేరు మండలం కేశవరాయనపాలెంనకు చెందిన ప్రియాంకలకు పెద్దలు వివాహం కుదిర్చారు. గురువారం ఎచ్చెర్ల మండలం మెట్టపేట సమీపంలోని ఓ కల్యాణ మండపంలో వివాహం చేయాలని పెద్దలు నిశ్చయించారు. అయితే పెళ్లికి ముందు వీరు గొప్ప ఆలోచన చేశారు.. నవ దంపతులు, బంధువులు అవయవదానంతో మరణానంతరం మరొకరి జీవితంలో వెలుగులు నింపాలని నిర్ణయం తీసుకున్నారు.

వెంటనే వీరు విజయనగరం జిల్లా చీపురుపల్లికి చెందిన మానవీయతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బీవీ గోవిందరాజులుకు సమాచారం ఇచ్చారు. ఇలా తాము అవయవదానం చేస్తామని చెప్పారు. ఆయన కూడా వీరి నిర్ణయాన్ని స్వాగతించారు.. ఈ మేరకు దాదాపు 60 మంది హామీ పత్రాలు అందజేశారు. ఈ యువ జంట తీసుకున్న నిర్ణయంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ జంట మాత్రమే కాదు గతంలో కూడా తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని జంటలు ఇలా అవయవదానంతో ఆదర్శంగా నిలిచారు. ఇది చాలా మంచి నిర్ణయం.. మరణం తర్వాత మరికొందరి ప్రాణాలను నిలబెట్టే అద్భుతమైన అవకాశమనే చెప్పాలి.

విజయనగరం ఎంపీ వినూత్న పథకాన్ని అమలు చేస్తున్నారు.. ఈ మేరకు ఒక్కొక్కరికి రూ.50వేలు ఇస్తున్నారు. పిల్లల కోసం ఈ హెడ్‌మాస్టర్ ఇంత గొప్పగా ఆలోచించారా.. సోషల్ మీడియాలో వీడియో వైరల్. విజయనగరంలో లెక్చరర్‌పై విద్యార్థిని విరుచుకుపడిన ఘటన కలకలం రేపింది.

# 'ఆంధ్రా కింగ్ తాలుకా' గ్లింప్స్..





చాలా రోజులకు రామ్ మళ్లీ ఓ ప్రేమ కథలో నటిస్తున్నట్టుగా ఉంది. ఇన్నాళ్లు మాస్ మంత్రం జపిస్తూ గుబురు గడ్డంతో కనిపించేవాడు. కానీ ఈ సారి స్లిమ్ అండ్ క్లీన్ లుక్‌లో అమ్మాయిల మనసు దోచే మునుపటి రామ్ కనిపించబోతోన్నాడు. రామ్, భాగ్య శ్రీ కాంబోలో మహేష్ బాబు. పి తెరకెక్కిస్తున్న సినిమాకు సంబంధించిన 'ఆంధ్ర కింగ్ తాలుకా' అంటూ టైటిల్ గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌లో సినిమా కాన్సెప్ట్ ఏంటో కూడా చెప్పినట్టు అనిపిస్తుంది. సినిమా థియేటర్.. టికెట్ల కోసం పలుకు బడిని వాడటం.. ఎమ్మెల్యే, పోలీస్ తాలుకా అంటూ ఇలా టికెట్లు తీసుకుంటూ ఉండటం.. ఆంధ్రా కింగ్ సూర్య సినిమా అంటే మామూలు విషయమా? అని చెప్పడం.. మన హీరో ఎంట్రీ ఇచ్చి ఫ్యాన్ అని చెప్పి.. ఆంధ్ర కింగ్ తాలుకా అని యాభై టికెట్లు తీసుకోవడవం వంటివి చూస్తుంటే నిజంగానే ఇదొక ఫ్యాన్ బయోపిక్‌లానే అనిపిస్తోంది.

చూస్తుంటే ఆంధ్రా కింగ్ తాలుకా అని ఏదో తెలుగు హీరోని పెట్టకుండా ఉపేంద్రను పెట్టారు. నిజంగా ఒక వేళ తెలుగు హీరోని రిఫరెన్సుగా తీసుకుని పెట్టి ఉంటే మాత్రం పెద్ద రచ్చే జరిగేది. ఆంధ్రా కింగ్ అని పవన్ కళ్యాణ్ అంటే మహేష్ బాబు ఫ్యాన్స్.. మహేష్ బాబుని ఆంధ్ర కింగ్ అని అంటే పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ వార్‌కి దిగేవారు. ఇక ఇలా తెలుగులో ఏ హీరోని రిఫరెన్సుగా తీసుకున్నా దెబ్బ పడేది. అందుకే మేకర్లను ఉపేంద్రను తీసుకొచ్చి ఓ కల్పిత పాత్రను వేయించారనిపిస్తోంది.

అసలే భాగ్య శ్రీకి మిస్టర్ బచ్చన్ రిమార్క్ ఉండిపోయింది. గ్లామర్ బాగానే ఉన్నా కూడా లక్ అంతగా లేనట్టుగా ఉంది. మిస్టర్

బచ్చన్ బ్లాక్ బస్టర్ అయి ఉంటే భాగ్య శ్రీకి మరిన్ని ఆఫర్లు వచ్చి ఉండేవి. మరి రామ్‌తో చేస్తున్న ఈ మూవీ అయినా భాగ్య శ్రీ ఫేట్ మారుస్తుందేమో చూడాలి. ఇక ఉపేంద్ర పాత్ర ఇందులో ఎంత లెంగ్త్ ఉంటుందని చూడాలి. రామ్ బర్త్ డే సందర్భంగా వదిలిన ఈ గ్లింప్స్ అయితే అతగాడి అభిమానుల్లో ఉత్సాహం, ఊపు నింపేలానే కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రి మూవీస్ భారీ ఎత్తున నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

# ఏమిటీ వాగుడు? ఏకిపారేస్తున్న నెటిజన్లు



'బేబీ' నిర్మాత ఎస్‌కేఎన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. 'చసింగిల్' సినిమా ప్రమోషన్లలో భాగంగా హీరోయిన్ కేతిక శర్మ గురించి ఆయన చేసిన కామెంట్స్ వివాదాస్పదంగా మారాయి. బాత్‌రూమ్ సింగర్ అంటూ ఆమెను ఉద్దేశించి మాట్లాడిన మాటలపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఇది కావాలని చేశారో లేక అనుకోకుండా జరిగిందో తెలియదు కానీ, ఈ వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో కూడా ఎస్‌కేఎన్ ఇలాంటి వివాదాల్లో చిక్కుకున్నారు. ఈరోజుల్లో సినిమాని జనాల్లోకి తీసుకెళ్లడానికి రకరకాల ప్రమోషనల్ స్ట్రాటజీలు ఫాలో అవ్వాల్సి వస్తోంది. రెగ్యులర్ గా ఏదో ఇంటర్వ్యూలు ఇచ్చామా, ప్రెస్ మీట్స్ పెట్టామా, థియేటర్లు విజిట్ చేశామా అన్నట్లు కాకుండా.. సంథింగ్ డిఫరెంట్ అనేలా ఏదైనా కొత్తగా చేస్తేనే ఆ సినిమా ఆడియన్స్ దృష్టిలో పడుతుంది. ఈ క్రమంలో కొన్ని చిత్రాలు వివాదాలతోనూ వార్తల్లో నిలుస్తుంటాయి. కావాలని అలా చేస్తారో, అనుకోకుండా అలా జరుగుతుందో తెలియదు కానీ.. ప్రీరిలీజ్ ఈవెంట్లలో, ఇంటర్వ్యూలలో చిత్ర బృందం మాట్లాడే మాటలు కాంట్రవర్సీ అవుతుంటాయి. ఇప్పుడు తాజాగా నిర్మాత ఎస్‌కేఎన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. శ్రీవిష్ణు, కేతిక శర్మ, ఇవానా హీరో హీరోయిన్లుగా నటించిన రీసెంట్ మూవీ 'చసింగిల్'. ఇటీవలే థియేటర్లలో విడుదలైన ఈ కామెడీ ఎంటర్టైనర్ కి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్ లో భాగంగా గీతా ఆర్ట్స్ కాంపౌండ్ కి చెందిన ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్ తో చిత్ర యూనిట్ చిట్ చాట్ నిర్వహించింది. ఇందులో హీరో హీరోయిన్లతో పాటుగా కమెడియన్ వెన్నెల కిషోర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ బాత్ రూమ్ కి యాక్సెస్ ఉండదంటూ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

'రొమాంటిక్' మూవీ ప్రమోషన్స్ లో కేతిక శర్మను హీరో ప్రభాస్ ఓ పాట పాడమని అడగ్గా.. తానొక బాత్ రూమ్ సింగర్ అని చెబుతుంది. ఇదే విషయాన్ని ఎస్‌కేఎన్ ప్రస్తావిస్తూ.. "అప్పుడెప్పుడో మా రాజాసాబ్ ప్రభాస్ ఇంటర్వ్యూ చూసాను. మీరు బాత్ రూమ్ సింగర్ అని తెలిసింది. మీ బాత్ రూమ్‌లోకి ఎలాగూ మాకు యాక్సెస్ ఉండదు కాబట్టి, మీరు ఇక్కడికి వచ్చారు కనుక ఒక సాంగ్ పాడితే మేమందరం హ్యాపీగా ఫీల్ అవుతాం" అని కేతికతో అన్నారు. దీంతో పక్కనే ఉన్న వెన్నెల కిషోర్ అందుకుం టూ.. మేమేమో కానీ, నువ్వైతే హ్యాపీగా ఫీల్ అవుతావని కౌంటర్ వేసాడు. నువ్వే తెచ్చావ్ కదా హార్ట్‌లో వైబ్రేషన్ అంటూ కేతిక ఓ సాంగ్ పాడగా.. "హే.. నాకేమీ సంబంధం లేదు" అంటూ ఎస్‌కేఎన్ సిగ్గు పడుతూ అన్నారు. పాట బాగా పడిందని ఆమెను మెచ్చుకున్నారు. ఇదే ఇంటర్వ్యూలో తనకు అమ్మాయిలతో కంఫర్ట్ ఎక్కువ అని కూడా నిర్మాత వ్యాఖ్యానించారు.

# బెల్లంకొండ శ్రీనివాస్‌పై కేసు నమోదు



బెల్లంకొండ శ్రీనివాస్ మీద పోలీసులు కేసు నమోదు చేసినట్టుగా సమాచారం. రాంగ్ రూట్లో రావడమే కాకుండా, ట్రాఫిక్ పోలెసుతో వాగ్వాదానికి దిగాడు. దీంతో అతని మీద జూబ్లిహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు ఫైల్ అయినట్టుగా తెలుస్తోంది. దీంతో భైరవం ప్రమోషన్స్‌కి ఏమైనా ఫుల్ స్టాప్ పడుతుందా? లేదంటే ఇదంతా కూడా భైరవం మూవీ ప్రమోషన్స్‌లో భాగమా? అన్నది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా బెల్లంకొండ శ్రీను మాత్రం ఇప్పుడు వార్తల్లో నిలుస్తున్నాడు.

భైరవం మూవీతో ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న బెల్లంకొండ శ్రీనివాస్ చుట్టూ ఓ కేసు చుట్టుకునేలా ఉంది. బెల్లంకొండ శ్రీను రాంగ్ రూట్‌లో రావడం, ట్రాఫిక్ పోలీస్‌తో వాగ్వాదం దిగడం అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు ఈ ఘటన మీద పోలీసులు కేసు నమోదు చేసినట్టుగా సమాచారం. బెల్లంకొండ శ్రీను తన ఇంటికి వెళ్తున్న క్రమంలో జర్నలిస్ట్ కాలనీ వద్ద ఈ ఘటన జరిగింది. రాంగ్ రూట్‌లో వస్తున్న బెల్లంకొండను పోలీస్ కానిస్టేబుల్ వారించినట్టుగా తెలుస్తోంది.

ఈనెల 13న రోడ్ నెంబర్ 45 మీదుగా జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలోని తన ఇంటికి బెల్లకొండ శ్రీనివాస్ వెళ్తున్నాడట. ఆ టైంలోనే జర్నలిస్ట్ కాలనీలోని చౌరస్తా వద్ద రాంగ్‌రూట్‌లో వెళ్లేందుకు హీరో ట్రై చేశాడు. అదే సమయంలో అక్కడే ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న నరేష్ అనే కానిస్టేబుల్ బెల్లంకొండ శ్రీనివాస్ వాహనాన్ని అడ్డుకున్నట్టుగా తెలుస్తోంది. రాంగ్ రూట్‌లో వెళ్లొద్దంటూ హీరోకి ఆ కానిస్టేబుల్ సూచించాడట. కానిస్టేబుల్ చెబుతున్నప్పటికీ హీరో మాత్రం మాట వినలేదు. అలా రాంగ్ రూట్‌లోనే ముందుకు వెళ్లేందుకు హీరో ప్రయత్నించాడు. ఈ క్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు బెల్లంకొండ శ్రీనివాస్‌కు మధ్య కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇక ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తే సీసీటీవీ ఫుటేజీ పరిశీలించి కేసు నమోదు చేసినట్టుగా తెలుస్తోంది.

బెల్లంకొండ శ్రీనివాస్ ప్రస్తుతం భైరవం అనే సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ చిత్రంలో నారా రోహిత్, మంచు మనోజ్, బెల్లంకొండ కలిసి నటించారు. ఈ మూవీకి విజయ్ కనకమేడల దర్శకత్వం వహించాడు. ఈ సినిమాను మే 30న ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు. ఈ క్రమంలో రిలీజ్ చేసిన దమ్ దమ్మారే పాట అందరినీ ఆకట్టుకుంది. ఇక ప్రమోషనల్ ఇంటర్వ్యూలు కూడా హీరోలు షురూ చేశారు. మిడ్ రేంజ్ హీరోల మల్టీ స్టారర్ ఎలా ఉంటుందో.. ఆడియెన్స్‌ని థియేటర్లకు రప్పిస్తారో లేదో చూడాలి. అసలే ఈ సమ్మర్ అంతా కూడా సో సోగా సాగుతున్న సంగతి తెలిసిందే. సరైన బ్లాక్ బస్టర్ హిట్ మాత్రం పడటం లేదు. హిట్ 3కి మంచి వసూళ్లు వస్తున్నాయని అంతా అనుకున్నారు. కానీ వెస్ట్ డిస్ట్రిబ్యూటర్ చేసిన కామెంట్లతో హిట్ 3 మీద అందరికీ అనుమానాలు పుట్టుకొచ్చాయన్న సంగతి తెలిసిందే.

# సమంత డేటింగ్ రూమర్స్.. రాజ్ భార్య పోస్ట్ వైరల్



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు, 'ఫ్యామిలీ మ్యాన్' డైరెక్టర్ రాజ్ నిడిమోరు గురించి కొంతకాలంగా సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతోన్న సంగతి తెలిసిందే. ఇటీవల రెగ్యులర్ గా కలిసి కనిపించడంతో వీరిద్దరూ డేటింగ్ లో ఉన్నారనే రూమర్స్ ప్రచారంలోకి వచ్చాయి. 'శుభం' సినిమా సెట్స్ లో తరచుగా మీట్ అవుతుండటం ఈ పుకార్లకు మరింత ఊతం ఇచ్చింది. ఇలాంటి టైంలో రాజ్ నిడిమోరుతో కలిసి దిగిన ఫొటోలను సామ్ ఇన్‌స్టాలో షేర్ చేయడం నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. ఈ నేపథ్యంలో రాజ్ భార్య ఇన్‌స్టాలో పెట్టిన ఓ పోస్ట్ వైరల్ అవుతోంది.

'శుభం' సినిమా మంచి విజయం సాధించిందంటూ బుధవారం సమంత ఇన్స్టాగ్రామ్ లో ఓ పోస్ట్ పెట్టింది. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అద్భుతమైన ప్రయాణం ప్రారంభమైందంటూ.. రాజ్ నిడిమోరు, చిత్ర బృందంతో కలిసి దిగిన ఫొటోలను సామ్ పంచుకుంది. వాటిల్లో విమానంలో రాజ్ భుజంపై సమంత తల ఆనించి కూర్చున్నట్లు ఓ సెల్ఫీ కూడా ఉంది. దీంతో వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని సోషల్ మీడియా కోడై కూసింది.

అయితే సరిగ్గా అదే సమయంలో రాజ్ నిడిమోరు సతీమణి శ్యామాలి ఇంస్టాగ్రామ్ స్టోరీలో ఓ సందేశాత్మక పోస్ట్ షేర్ చేసింది.

"నా గురించి ఆలోచించేవారు. నన్ను చూసేవారు.. నాతో మాట్లాడేవారు.. నా గురించి మాట్లాడేవారు.. నా గురించి వినేవారు.. వినిపించేవారు.. నా గురించి చదివి, నా గురించి వ్రాసేవారు.. ఈ రోజు నన్ను కలిసే ప్రతి ఒక్కరికీ నేను ప్రేమ, ఆశీస్సులను పంపుతున్నా" అనే కొటేషన్ ను శ్యామాలి తన స్టోరీలో పోస్ట్ చేసింది. ఇక్కడ ఆమె ఎవరినీ ట్యాగ్ చేయలేదు.. ఎవరి పేరునూ ప్రస్తావించలేదు. అయినప్పటికీ రాజ్ నిడిమోరుతో సమంత ఫోటోను షేర్ చేసిన రోజే ఆ పోస్ట్ రావడంతో నెట్టింట వైరల్‌గా మారింది. గత కొంతకాలంగా ఇన్‌స్టాలో ఎలాంటి పోస్ట్ షేర్ చేయని శ్యామాలి.. ఇప్పుడు ఉన్నట్టుండి ఇలాంటి సందేశం ఎందుకు షేర్ చేసిందా? అని నెటిజన్లు డిస్కషన్ మొదలుపెట్టారు.

శ్యామాలి విషయానికి వస్తే.. ఆమె కూడా సినీ ఇండస్ట్రీలో రాణిస్తోంది. రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా, విశాల్ భరద్వాజ్ వంటి బాలీవుడ్ అగ్ర దర్శకుల దగ్గర డైరెక్షన్ డిపార్ట్మెంట్ లో పని చేసింది. 'రంగ్ దే బసంతి', 'ఓంకార', 'ఏక్ నోదిర్ గోల్పో' వంటి చిత్రాలకు క్రియేటివ్ కన్సల్టెంట్‌గా, స్క్రిప్ట్ రైటర్ గా వర్క్ చేసినట్లు తెలుస్తోంది. 2015లో రాజ్ నిడిమోరుతో శ్యామాలి వివాహం జరిగింది. తాను రూపొందించే చిత్రాలకు క్యాస్టింగ్ విషయంలో తన భార్య సహాయం చేస్తుందని రాజ్ గతంలో పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. అయితే రాజ్ – శ్యామాలి విడిపోతున్నారని కొన్ని రోజుల క్రితం రూమర్స్ వినిపించాయి. ఇంతలోనే రాజ్ – సమంత డేటింగ్ రూమర్స్ పుట్టుకొచ్చాయి.



# దాదాసాహెబ్ ఫాల్కేగా...

మ్యాన్ ఆఫ్ మాసెస్ ప్రస్తుతం ఎన్టీఆర్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. 'వార్ 2'తో బాలీవుడ్ లోకి అడుగుపెడుతున్న తారక్.. సలార్, చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ తో 'డ్రాగన్' మూవీ చేస్తున్నారు. దీని తర్వాత యంగ్ టైగర్ చేయబోయే రెండు ప్రాజెక్ట్స్ పై క్లారిటీ వచ్చేసింది. అయితే ఇప్పుడు వినిపిస్తున్న వార్త ఏంటంటే, ఎన్టీఆర్ ఓ బయోపిక్ లో నటించబోతున్నారట. జూనియర్ ఎన్టీఆర్ లైనప్ లో నాలుగు క్రేజీ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్' మూవీలో నటిస్తున్నారు. ఇప్పటికే అయాన్ ముఖర్జీ డైరెక్షన్ లో 'వార్ 2' సినిమా షూటింగ్ కంప్లీట్ చేశారు. ఇది ఆయనకు బాలీవుడ్ డెబ్యూ. హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ఆగస్టు 14న ఈ సినిమా రిలీజ్ కానుంది. ఇదే క్రమంలో కొరటాల శివతో 'దేవర 2' తెరకెక్కనుంది. తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తో ఓ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా వార్తలు వస్తున్నాయి. అయితే తారక్ త్వరలోనే ఓ బయోపిక్ లో నటించే అవకాశం ఉందని కథనాలు చక్కర్లు కొడుతున్నాయి.

భారతీయ చలన చిత్ర పరిశ్రమ ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ రెండేళ్ల కిందట 'మేడ్ ఇన్ ఇండియా' అనే సినిమాని అనౌన్స్ చేశారు. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి సమర్పణలో నితిన్ కక్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. మాక్స్ స్టూడియోస్, షోయింగ్ బిజినెస్ బ్యానర్లపై వరుణ్ గుప్తా, ఎస్.ఎస్.కార్తికేయ ఈ ప్రాజెక్ట్ ను నిర్మిస్తారని తెలిపారు. దీనికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడిస్తామని పేర్కొన్నారు. కానీ ఆ తర్వాత ఈ సినిమా గురించి ఎక్కడా మాట్లాడుకోలేదు. అయితే ఇప్పుడు ఉన్నట్టుండి ఇందులో ఎన్టీఆర్ నటిస్తారని బాంబే మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,